





# విజయభాను

విశాఖపట్నం, గురువారం 11-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 262 పేజీలు : 8 వెల : 1 రూపాయి







# ప్రతిష్టాత్మకంగా స్పందన

- వారం రోజుల్లో అర్జీలన్నింటినీ హృదయ'స్పందన'తో పరిష్కరించాలి
- 72 గంటల్లోనే పింఛను, రేషన్ కార్డులు జారీచేసే మెకానిజం
- వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతి జిల్లాకు రూ.15 కోట్లు
- రైతు ఆత్మహత్య కేసుల్లో ఎక్స్ గ్రేషియా అందించాలి
- లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అన్ని ప్రభుత్వ పథకాలు
- అవినీతి నిర్మూలనకు కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చొరవ చూపాలి
- జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, ఆ కార్యక్రమంలో అందే అర్జీలకు నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలని జిల్లా కలెక్టర్లను, ఎస్.పి.లను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి పలు అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వ పరిష్కరిస్తుంది అనే గంపెడు ఆశతో స్పందన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున అర్జీలను సమర్పించుకుంటున్నారన్నారు. అటువంటి అర్జీలను హృదయ స్పందనతో మాత్రమే పరిష్కరించాలి తప్ప ఏదో ఒక కారణాన్ని చూపుతూ తిరస్కరించడం సరికాదన్నారు. ఈ అర్జీల పరిష్కారానికి చక్కని మెఖనిజాన్ని ఏర్పాటు చేసి వారం రోజుల్లో అవిన్నీ పరిష్కారం అయ్యే విధంగా జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలన్నారు. ప్రతి మండలంలోనూ కూడా ఈ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అందే అర్జీలను సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. అర్జీలు అందజేసేందుకు వచ్చే ప్రజలకు చక్కని సౌకర్యాలు కల్పించాలని, కార్యాలయాల వద్ద షామియానా, కుర్చీలు, త్రాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలను అర్జీదారులకు కల్పించి, వారిని ఎంతో ఆదరంగా చూసుకోవాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి సూచించారు.

లబ్దిదారుల ఇళ్ల వద్దకే అన్ని ప్రభుత్వ పథకాలు నేరుగా డెలివరీ చేయాలనే చిత్తశుద్ధితో గ్రామ సచివాలయ మరియు వాలంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదన్నారు. ఈ వ్యవస్థ ద్వారా అర్హులు అందరికీ ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులను కేవలం 72 గంటల్లోనే అర్హులు అయిన లబ్దిదారులు అందరికీ ఈ గ్రామ సచివాలయం ద్వారా అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, లామినేటెడ్ మిషన్ తదితర పరికరాలను గ్రామ సచివాలంలో ఉంచి డైనమిక్ గా అవి పనిచేసేలా తీర్చిదిద్దుతామన్నారు.

రాష్ట్రంలోని అన్ని వసతి గృహాల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి జిల్లాకు రూ.15 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నిధులను సద్వినియోగ పర్చుకుంటూ అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో ఆహ్లాదకరమైన పరిస్థితులు, వాతావరణాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్లకు

తరువాయి 2లో..


టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ అట్టాడ బాబుజీ

అధికార, ప్రతిపక్ష సంఖ్యా బలాన్ని బట్టి

## అందరికీ మాట్లాడే అవకాశం

- సభాపతికి పూర్తి అధికారాలిచ్చిన జగన్
- ఇటువంటి నిర్ణయం చరిత్రలోనే జరగలేదు
- సభా వ్యవహారాలపై సభ్యులకు క్లాసులు
- స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం
- శాసన సభాపతి తమ్మినేని సీతారాం



అమరావతి : బడ్జెట్ సమావేశాలను అర్థవంతంగా నిర్వహిస్తామని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు అనుభవజ్ఞులైన వారితో సమానంగా సభలో అవకాశాలు ఇస్తానని పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... శాసన సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులకు

తరువాయి 2లో..

## ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల



అమరావతి : విభజన తర్వాత ప్రజలు ఆశించి నంతగా పరిపాలన జరుగ లేదని ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. జాతీయ సగటుతో ఆంధ్రప్రదేశ్ స్థూల ఉత్పత్తి తక్కువేనని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆయన బుధ వారం శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ

తరువాయి 2లో..

## నేటి నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు

విజయవాడః నేటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బుధవారం స్పీకర్ తమ్మినేని అధ్యక్షతన బీఏసీ సమావేశం కూడా నిర్వహించారు. అయితే గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, పథకాలపై వైసీపీ ప్రభుత్వ శ్వేతపత్రాలను విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంపై టీడీపీ కూడా సానుకూలంగా స్పందించింది. సర్కార్ శ్వేతపత్రాలు విడుదల చేయడం మంచిదేనని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రభుత్వం విడుదల చేసే శ్వేతపత్రాల్లో వాస్తవాలుంటే స్వాగతిస్తామని.. టీడీపీ ప్రభుత్వాన్ని విమర్శించేలా ఉంటే తాము పోటీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తామన్నారు. తాజాగా ఈ వ్యవహారంపై ప్రతిపక్ష నేత చంద్రబాబు కూడా స్పందించారు. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన

తరువాయి 2లో..

## కర్నాటకంలో కొత్త మలుపు

**స్పీకర్ రాజ్యాంగవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారు**
**రాజీనామాల ఆమోదం ఆలస్యం చేస్తున్నారు**
**డోలాయమానంలో రెబల్ ఎమ్మెల్యేల పరిస్థితి**
**సుప్రీం కోర్టుకు చేరిన ఎమ్మెల్యేల తంతు**



దిల్లీ: కర్ణాటక రాజకీయ సంక్షోభం కొత్త మలుపు తిరిగింది. అసమ్మతి ఎమ్మెల్యేల రాజీనామాలను స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో ఈ వ్యవహారం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. తమ రాజీనామాలను ఆమోదించకుండా స్పీకర్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్, జేడీఎస్ అసంతృప్త ఎమ్మెల్యేలు సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. రాజీనామాలను ఆమోదించకుండా కావాలనే ఆలస్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. కుమారస్వామి సీఎంగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో పాలన గాడితప్పిందని.. అవినీతి, కుంభకోణాలు జరిగాయని ఎమ్మెల్యేలు పిటిషన్‌లో ఆరోపణలు చేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని ఎమ్మెల్యేల తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ప్రధాన న్యాయమూర్తి ముందు ప్రస్తావించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించేందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీనిపై నేడు విచారణ చేపట్టనుంది. అసమ్మతి ఎమ్మెల్యేల రాజీనామాల్లో కొన్ని సరిగా లేవంటూ స్పీకర్ రమేశ్ కుమార్ పేర్కొన్న విషయం తెలిసిందే. మరో రోజు వచ్చి రాజీనామాలు సమర్పించి, దానికి సహేతుకమైన వివరణ ఇవ్వాలని స్పీకర్ స్పష్టం చేశారు. దీంతో రెబల్ ఎమ్మెల్యేల పరిస్థితి డోలాయమానంలో పడినట్లయింది. మరోవైపు అసమ్మతులను బుజ్జగించేందుకు కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ నేడు ముంబయి వెళ్లారు. అయితే ఎమ్మెల్యేలను కలవకుండా పోలీసులు

తరువాయి 2లో..

చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడితే

## ఉరిశిక్ష

- కార్మిక రక్షణ కోడ్‌కు ఆమోద ముద్ర
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



న్యూదిల్లీ: కేంద్ర కేబినెట్ బుధవారం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భేటీ అయిన కేబినెట్ పలు అంశాలపై చర్చించి వివరాలు ప్రకటించింది. పోక్సో చట్ట (2012) సవరణకు ఆమోదం తెలిపింది. చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడితే ఉరిశిక్ష పడేలా చట్టానికి సవరణ చేయనుంది. అలాగే, చైల్డ్ పోర్నోగ్రఫీకి పాల్పడితే జరిమానా, జైలు శిక్ష విధించేలా చట్టాన్ని సవరణ చేయనుంది. మరోవైపు, సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) సంస్థ చట్టబద్ధమైనది కాదని ప్రకటన చేసింది. పంజాబ్ సహా పలు రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపాక ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దేశంలోని

తరువాయి 2లో..






## టీడీపీ ఇన్‌ఛార్జి బాధ్యతలు పరిటాల కుటుంబానికే



అనంతపురం: ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బాధ్యతలు పరిటాల కుటుంబానికే అప్పజెబుతున్నామని, వేలాదిమంది కార్యకర్తల హర్షధ్వానాల మధ్య మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాప్తాడు, ధర్మవరం రెండు నియోజవర్గాల బాధ్యతలు పరిటాల కుటుంబానికే ఇస్తున్నామని అన్నారు. అయితే ఇందులో పరిటాల సునీత, శ్రీరాం.. ఎవరు ఎక్కడ బాధ్యతలు తీసుకుంటారో వారి నిర్ణయానికే వదిలివేస్తున్నట్లు ఆయన

తరువాయి 2లో..



## ప్లాస్టిక్ భూతాన్ని పారదోలుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. : కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



వియనగరం : విజయనగరం కార్పొరేషన్ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తేనే సమాజానికి భవిష్యత్ ఉంటుందన్నారు. బుధవారం కార్పొరేషన్ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రజలు, వ్యాపారస్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా సంచుల తయారీకోసం స్వచ్ఛంద సంస్థలు, నగరదీపికలు, మహిళా సంఘాల సభ్యులతో చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడమే కాకుండా, ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి రీసైక్లింగ్ చేయడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. పట్టణంలోని పాల ప్యాకెట్లు, టాటా గ్లూకోజ్ తదితర కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడి తిరిగి ఆ కవర్లను రీసైక్లింగ్ కొరకు వారికే అమ్మడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ విచ్చలవిడిగా వాడకం వలన భవిష్యత్‌లో పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతీరోజు దాడులు చేస్తున్నామని గత మూడు నెలలుగా పలు వ్యాపార సంస్థల నుండి 290 కేజీల ప్లాస్టిక్ సంచులను, గ్లాసులను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.2,66,000 వరకు జరీమానాలు విధించామన్నారు. ఇకపై ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు అమ్మేవారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అవసరమైతే చట్టప్రకారం కేసులు నమోదు చేసి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. జరీమానా కూడా భారీ స్థాయిలో వేస్తామని తెలియజేశారు. బయట ప్రాంతాల నుండి పెళ్లిల్లకు, ఇతర కార్యక్రమాలకు ప్లాస్టిక్ వస్తువులు తీసుకు వస్తున్నారని, కళ్యాణ మండపాల్లో కూడా దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కళ్యాణ మండపాల యాజమాన్యాలు పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. ఎంహెచ్ఓ డా.ప్రణీత మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ప్రజలు క్యాన్సర్ భారినపడి అకాల మరణాలు సంభ విస్తున్నాయన్నారు. ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నియంత్రించడానికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రజలు ప్లాస్టిక్‌ను వినియోగించకుండా జనపనార సంచులు, కాగితం, గుడ్డలతో తయారు చేసిన సంచులను వినియోగించాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు అమ్మే షాపులపై దాడులు చేస్తా మన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వ్యాపారులను క్షమించేది లేదన్నారు. యువతలో ప్లాస్టిక్ నియంత్రణ పట్ల అవగాహన కల్పించడానికి కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్యం కలిగిస్తామన్నారు. ఈ సమావేశంలో పర్యావరణ ఇంజనీర్ వెంకటరమణ, మన ఊరు విజయనగరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## రామనారాయణంలో సుందరకాండ పారాయణం



విజయనగరం : రామాయణంలో 5వ కాండ అయిన సుందర కాండ 12000వ శ్లోకంతో ప్రారంభమౌతుందని, 68 సర్గలు గల సుందరకాండను పారాయణకాండ అని పిలుస్తారని ఆధ్యాత్మిక వేత్త ఇవటూరి నారాయణశర్మ అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ప్రతీనెలా పునర్వసు నక్షత్రానికి ముందు నాలుగు రోజులు బాలకాండ, నక్షత్రం తరువాత ఐదు రోజులు సుందరకాండ పారాయణం జరుగుతున్న నేపథ్యంలో ఆయన ప్రసంగిస్తూ బ్రహ్మాండ పురాణంలో దీనిని సౌందర్యకాండ అని చెప్పబడిందని వివరించారు. ఈ పారాయణోత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మరణాంతర జీవితం ..



విజయనగరం: అవయవాలు దానం చేయడమంటే మరణాంతర జీవితాన్ని పొందడమేనని ప్రముఖ వైద్యులు కె.ఎ.నాయుడు అన్నారు. ఆ్థని ఉపాధ్యా భవన్‌లో బుధవారం అవయవదానం.. అవగాహన సదస్సు అనంతరం దాతల పేర్లు నమోదు కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జీవించిఉండగా క్నిలు, రక్తం, ప్లేట్‌లేట్స్, ఇలా కొన్నిదానం చేయవచ్చని, మరణించాక మన ముందుగా మనం ఇచ్చిన అంగీకారంతో ఆరు ఆర్గాన్స్...మరో ఆరు టిష్యూలను ప్రతి మనిషి దానం చేయవచ్చని తెలిపారు.11 మందికి మనం ప్రాణం నిలబెట్టిన వారం అవుతామని అన్నారు. అలాగే అంధులకు మరణించిన వ్యక్తినుండి కార్నియ తీసి వేరొకరికి పెట్టడం వల్ల చూపు ప్రసాదించవచ్చని తెలిపారు. సమావేశంలో డాక్టర్ పెనుమత్స సురేష్‌మాట్లాడుతూ అపోహలతో.. అనుమానాలతో మనం జీవిస్తున్నామని అమెరికాలో 40 శాతం మంది అవయవదానం చేస్తుంటే మనదేశంలో 0.3 శాతం మంది మాత్రమే ముందుకు వస్తున్నారని అన్నారు. 1980 పూర్వ రక్తదానంపై అవగాహన లేదని నేడు రక్తదానాం చేసేందుకు ముందుకు వస్తున్నారని అలాగే అవయవదానం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విశాఖ సావిత్రిభాయి పులే ఫౌండేషన్ సౌజన్యంతో జరిగింది. "నావూరు విజయనగరంవ్యవస్థాపక అధ్య క్షులు గుమ్మ లూరి విశాలాక్షి, కళ్యాణి, జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.అచ్చిరెడ్డి, చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు ముడిదాపు రాము, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలు పర్యటన పరిశీలన పాఠశాలలో మంచి నీటి కొరత



అనంతగిరి : మండల కేంద్రంలో గల ఆశ్రమ బాలికల-1 ఆశ్రమ పాఠశాల బాలికల-2 మరియు కొత్తవలస బాలుర ఆశ్రమ పాఠశాల్లో పర్యటించి అమ్మ గుడి కార్యక్రమంపై విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ అమ్మ ఒడి పథకం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పత్రిక చేయాలని ప్రైవేటు పాఠశాలలకు వర్తింపచేయ కూడదని. ఈ సందర్భంగా అనంతగిరి ఎంపి టిసి దీసరి గరాజు అన్నారు అమ్మఒడి పథకం ప్రయివేటు పాఠశాలలకు కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఈ విష యంపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు అన్నారు

**ఆశ్రమ పాఠశాల 2 లో సమస్యలు :** ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు 475 మంది ఉన్నారని వారికి మంచినీటి ట్యాంకు ఒకటే కలదు ఈ పాఠశాలలో 1, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నది, స్నానాలకు విద్యార్థులు ఆరుబయట కు వెళ్ళవలసి వస్తుంది 2, తరగతి గదులు కొరత ఉన్నది 3, మరుగుదొడ్లు పద మూడు ఉండగా అందలో నాలుగు రూములు మాత్రమే పని చేస్తున్నాయి విద్యార్థులకు 32 స్నానం గదులు అవసరం ఉన్నా అన్నిలేవు, ఉపాధ్యాయుల కొరత, లెక్కలు, తెలుగు, హిందీ, ఎన్ఎస్, భర్తీ చేయవలసి ఉన్నది కొత్త వలస బాలురు ఆశ్రమ పాఠశాలలో 414 మంది విద్యార్థులు ఉండగా వారికి సరిపడ్డా గదులు లేవు 10:రూములు మాత్రమే ఉన్నాయి డైనింగ్ హాలు అవసరం ఉన్నది స్నానాలగదులు ర లేవు. ఉపాధ్యా యులకు స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలి ఈ కార్య క్రమంలో అనంతగిరి మాజీ ఎంపిటిసి దీసరి గంగరాజు,. జన్ని సుబ్బా రావు, కందుల పూర్ణ నందు, బి.దేవుడు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి అవంతి యువసేన సంఘం రూ.10,000లు అందజేత



భీమునిపట్నం : కొన్ని సంవత్సరాలుగా అనా రోగ్యంతో బాధపడుతున్న తగరపు వలస రాజ వీధికి చెందిన మాదాబత్తుల సూర్య నారాయణ కుమారుడు 14 సంవత్సరాల శివరామకి బుధవారం హాసిని వర్మ ధనసహాయంతో అవంతి యువ సేవ సంఘము తరుపున 10 000 రూపాయలు అందజేశారు. ఈ సంద ర్భంగా యువ సేవా సంఘము సభ్యులు మాట్లాడుతూ హాసిని వర్మ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ అవంతి యువ సేవ సంఘము మరిన్ని మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని, స్థానికి యువతకు మంచి సందేసాన్ని ఇవ్వాలని మనసు పూర్తిగా కోరు కుంటున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి ,యలమంచిలి మురళి, యువజన నాయకులు చిల్లా వంశీ రెడ్డి, మొకర నరసింగరావు, భాకి చంద్రశేఖర్, కాళ్ళ రాజేష్, కనకరాజు, చెన్నా అశోక్, అక్రమాని రమణ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షలకు అపరాధ రుసుం లేకుండా ఈనెల 15 వరకూ గడువు

భీమునిపట్నం : దక్షిణ భారతదేశ హిందీ పరీక్షలకు ఫీజు చెల్లింపు గడువును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 15 వరకు చెల్లించ వచ్చ ని అదర్శ హిందీ ప్రేమిమండ లి అధ్యక్షులు కె.ఎస్. ఆర్ క ృష్ణా రావు తెలిపారు. సెప్టెంబర్ 14,15 తేదీల్లో జరగనున్న పరీక్షలకు పది రూపాయలు అపరాధ రుసుము తో ఈ నెల 30 వరకు, ఇరవై రూపాయలు అపరాధ రుసు ముతో ఆగస్ట్ 10వరకు చెల్లించవచ్చని అన్నారు. దీనికి సంబంధించిన ఉచిత శిక్షణ తరగతులు ప్రతీ రెండవ శనివారం, ఆదివారం స్థానిక పండిట్ నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకూ నిర్వహించ నున్నట్లు తెలిపారు.వివరాలకోసం 89856 47419లో సంప్రదించాలని ఆయన కోరారు.

## వృద్ధమిత్ర కమిటీలు నియమించండి : జిల్లా వయోశ్రేష్టుల సంక్షేమ సంఘం



విజయనగరం : జిల్లా వయో శ్రేష్టుల సంక్షేమ సంఘం జిల్లా ఎస్పీ బి.రాజ కుమారిను జిల్లాపోలీసు కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛంలుఇచ్చి, అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వయో శ్రేష్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.పి. ఈశ్వర్ మాట్లాడుతూ దురదృష్టవసాత్తు సమాజంలో మానవత్వం కనుమరగవుతుందని, వయస్సు మీద పడిన తల్లిదండ్రులను, పెద్దలను వారి వారసులు, కుటుంబ సభ్యులుచే నిర్లక్ష్యం చేయబడుతున్నారన్నారు. అయితే, జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో గత కొన్ని సం॥లుగా వయో వృద్ధుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారు పోలీసు స్టేషనును ఆశ్రయించగానే,వారిని సాదరంగా ఆహ్వానిస్తూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపడం అభినందనీయమన్నారు. వివిధ పోలీసు స్టేషనుల్లో పనిచేసే వృద్ధమిత్ర సమన్వయకర్తలు ఇటీవల కాలంలో బదిలీలు కావడంతో వారి స్థానంలో క్రొత్తగా వచ్చిన పోలీసు సిబ్బందిలో ఒకరిని వృద్ధమిత్ర సమన్వయకర్తలుగా నియమించాలని కోరారు. వారి అభ్యర్ధనలను విన్న జిల్లా ఎస్పీ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందిం చారు. అన్ని పోలీసు స్టేషనుల్లోను వృద్ధమిత్ర సమన్వయకర్తలను నియ మిస్తామని, వృద్ధులకు సేవలందించి, వారి సమస్యలను పరిష్కరిం చేందుకు చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎక్కడైనా పోలీసు స్టేషనులకు వెళ్ళిన వృద్ధులకు న్యాయం జరగనట్లుగా, ఫిర్యాదుల పట్ల స్పందించలేని సంఘటనలు ఏమైనా ఉంటే తనను నేరుగా సంప్రదించ వచ్చునన్నారు. ప్రతీ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంలో ఫిర్యాదు చెయ్యవచ్చునన్నారు. పోలీసు స్టేషనులకు వచ్చేందుకు అవకాశం లేనివారు పోలీసు వాట్సాప్ హెల్ప్‌లైను నంబరు 6389898989కు లేదా డయల్ - 100కు లేదా తన ఫోను నంబరు 94407 95900కుసమాచారం అందించవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోశ్రేష్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.పి. ఈశ్వర్, ప్రధానకార్యదర్శి గిడుతూరి పైడితల్లి, ఉపాధ్యక్షులు సిహెచ్ త్రినాధ్ ప్రసాద్, బి. జగన్నాధరావు, ఎ. బసవమూర్తి, సిహెచ్. రామారావు, మురళీ భగవాన్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రతిష్టాత్మకంగా స్పందన

ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలంలో 1,513 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక వెల్లడి చేస్తున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే వారిలో కేవలం 319 కేసులకు మాత్రమే ఎక్స్ గ్రేషియా అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన కేసులను కూడా మరోసారి సమీక్షించి అర్హులు ఎవరైనా ఉంటే వెంటనే ఎక్సగ్రేషియా అందజేయాలని జిల్లా కలెక్టర్లకు ఆయన సూచించారు. జరగరాని సంఘటనలు ఏరైతు కుంటుంబంలోనైనా జరిగితే కలెక్టర్ వెంటనే స్పందించి స్థానిక శాసన సభ్యులతో కలసి ఆ కుటుంబాన్ని పరామర్శించాలని, రైతు కుటుంబాల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలని సూచించారు.

తాసీల్దారు, సబ్-రిజిస్ట్రారు, టౌన్ ప్లానింగ్, పోలీస్ తదితర కార్యాలయాల్లో అవినీతి పెద్ద ఎత్తున జరుగుతున్నదని, లంచం ఇవ్వనిదే అక్కడ ఎటు వంటి పనులు జరగడం లేదన్నారు. ఇటువంటి అవినీతి కార్యకలాపాలను నియంత్రించే విషయం పై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

***వినతుల పరిష్కారంలో నాణ్యత ఉండాలి***

'స్పందన' కార్యక్రమానికి వస్తున్న వినతులు పరిష్కారంలో నాణ్యత ఉండాలని సీఎం జగన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు స్పందన కార్యక్రమాన్ని గైర్హాజరు కావద్దని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల నుంచి వస్తున్న వినతులకు తప్పకుండా రశీదులు ఇవ్వాలని తెలిపారు. అర్జీదారులకు ఇచ్చే రశీదు మీద కూడా తేదీని రాసివాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లు బాగా పని చేస్తున్నారని చెప్పిన ముఖ్యమంత్రి వారిని అభినందించారు. అలాగే వినతుల పరిష్కారంలో లోపాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు.

'విజయవాడ సెంట్రల్ నుంచి ఒక వినతి వచ్చింది. బినామీ డీలర్ రేషన్ షాపు నిర్వహిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే అధికారులు సరైన పత్రాలు చూపించలేదని ఆ ఫిర్యాదును తిరస్కరించారు. కానీ ఫిర్యాదుదారు ఎలా పత్రాలు చూపిస్తారనేది అధికారులు ఆలోచించాలి. విచారణ చేపట్టాల్సిన బాధ్యత మనది. విచారణ చేయకుండా ఫిర్యాదును తిరస్కరిస్తే.. ఈ కార్యక్రమం వల్ల ఏం ప్రయోజనం?. అధికారులు మనసుపెట్టి సమస్యలను పరిష్కరించాలి. ఎవరైన బాధపడి మన దగ్గరికి వచ్చారంటే మనం దానిని ఫీల్ అయి ఆ వినతిని పరిష్కరించేందుకు క ృషి? చేయాలి. అర్జీదారులకు ఇచ్చే రశీదులో ఎప్పటిలోగా దానిని పరిష్కరిస్తామనేది రాసి కూడా ఇవ్వాలి. మొదటి స్పందన కార్యక్రమానికి 4,400కు పైగా వినతులు వచ్చాయి. వినతుల పరిష్కారం కోసం పటిష్ట యంత్రాంగం ఏర్పాటు చేయాలి. క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేపట్టాల'ని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

***హౌసింగ్, రేషన్‌కార్డులపై ఎక్కువ వినతులు..***

హౌసింగ్, రేషన్‌కార్డులపై అధిక సంఖ్యలో వినతులు వస్తున్నట్టు ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దానిపై స్పందించిన ముఖ్యమంత్రి.. వాటిని పరిష్కరించడానికి గ్రామ సచివాలయాలను సమర్ధవంతంగా వాడతామని తెలిపారు. రేషన్‌కార్డు, పెన్షన్ ఏది అడిగినా 72 గంటల్లో పరిష్కరించమని చెబుతున్నట్టు పేర్కొన్నారు. గ్రామ సచివాలయాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

ప్రతి జాబితాను గ్రామ సచివాలయాల్లో ఉంచుతామన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకూడని పరిస్థితి ఉండకూడదని చెప్పారు. గ్రామ వాలంటీర్లను సమర్దవంతంగా వాడుకోవాలన్నారు. హాస్టళ్లలో వసతుల మెరుగుదల కోసం ప్రతి జిల్లాకు 15 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్టు పేర్కొన్నారు. కలెక్టర్లు తనిఖీలకు వెళ్లేలోపు వాటికి సంబంధించిన నివేదికలు తెప్పించుకోని.. ఆ మేరకు నిధులను ఖర్చు చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు సరైన వసతులు కల్పించాలని.. ప్రతి మండలంలో కూడా స్పందన కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## అందరికీ మాట్లాడే అవకాశం

ఇప్పటికే సభ వ్యవహారాలపై క్లాసులు నిర్వహించామని తెలిపారు. అర్థవంతమైన బిల్లులను సభలో ప్రవేశపెడుతున్నారని... సభ నిర్వహణపై సభాపతికి పూర్తి స్థాయిలో సీఎం అధికారం ఇవ్వడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని వ్యాఖ్యానించారు.

అదే విధంగా సభలో ప్రతిపక్ష పార్టీ సలహాలు, సూచనలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం ప్రజాస్వామ్యం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శమన్నారు. సభలో అధికార, ప్రతిపక్ష సంఖ్యా బలాన్ని బట్టి మాట్లాడే అవకాశం ఇస్తానని స్పీకర్ తమ్మినేని వెల్లడించారు. గతంలో మాదిరి కాకుండా సభలో సభ్యులు వేసే ప్రశ్నలకు వెంటనే సమాధానాలు వచ్చేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాల వ్యవహారాల సలహామండలి (బీఏసీ) సమావేశం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి, సభా నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, అసెంబ్లీ కార్యదర్శి పి.బాలక ృష్ణమాచార్యులు చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మంత్రులు కన్నబాబు, అనిల్ కుమార్ యాదవ్, టీడీపీ తరఫున అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల

సందర్భంగా సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ...ఏపీలో వినియోగ ద్రవ్యోల్బణం భారీగా పెరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో పెద్ద ఎత్తున అప్పులు చేసిందని.. ప్రస్తుతం ఆ అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయని పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రంపై 3 లక్షల 62 వేల కోట్ల రూపాయల అప్పు భారం మోపారన్నారు. తమ ప్రభుత్వం మానవ వనరులపై దృష్టి సారించి వారిపైనే ఎక్కువ పెట్టుబడి పెట్టాలనే యోచనలో ఉందన్నారు.

2014-17 మధ్య రాష్ట్రంలో 5 శాతం వృద్ధిరేటు మాత్రమే పెరిగింది. ద్రవ్యోల్బణం జాతీయస్థాయిలో తగ్గింది. ఏపీలో మాత్రం వినియోగ ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. ఎఫ్ఆర్‌బీఎం చట్ట ప్రకారం రాష్ట్ర జీడీపీలో 3 శాతం దాటి అప్పులు చేయకూడదు. కానీ గత ప్రభుత్వం ఆ పరిమితిని దాటి అప్పులు చేసింది. పన్ను రూపంలో వచ్చే ఆదాయం పరంగా చూసినట్లైతే తెలంగాణ కంటే మనం బాగా వెనుకబడి ఉన్నాం. మౌలిక రంగాల్లో ఎక్కువ పెట్టుబడులు పెట్టలేదు. రాష్ట్ర రెవెన్యూ లోటు 66 వేల కోట్ల రూపాయలకు పెరిగింది. తెలంగాణకు వచ్చినంతగా మనకు పన్ను ఆదాయం రావడం లేదు అని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయరంగంలో 1999- 2004 మధ్య కాలంలో 3.66 శాతం వృద్ధిరేటు ఉంది. 2004- 2009 మధ్య ఐదేళ్ల కాలంలో 6.14 శాతం నమోదైంది. రాష్ట్రంలోని అన్ని శాఖల్లోనూ పెద్ద ఎత్తున నిధుల చెల్లింపులను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. కాంట్రాక్టర్ల బిల్లులు మాత్రం పెండింగ్‌లో లేకుండా చెల్లించింది. ఆర్నెల్ల క్రితం నాటి మధ్యాహ్న భోజన పథకం బిల్లులతో పాటు ంగార్డులు, అంగన్‌వాడీల జీతాలను సైతం పెండింగ్‌లో ఉంచింది అని బుగ్గన వివరించారు.

## కర్నాటకంలో కొత్త మలుపు

ఆయనను అడ్డుకున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో కర్ణాటక రాజకీయాలు క్షణక్షణం ఉత్కంఠగా మారుతున్నాయి. మరి ఈ సంక్షోభానికి ఎలాంటి ముగింపు వస్తుందో వేచి చూడాల్సిందే.

## చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడితే ఉరిశిక్ష

లక్షలాది మంది సంఘటిత, అసంఘటిత కార్మికులకు మేలు చేసే కార్మిక రక్షణ కోడ్‌కు ఆమోద ముద్ర వేసింది. 13 కేంద్ర కార్మిక చట్టాలను ఈ ఒకే కోడ్ పరిధిలోకి తీసుకురానుంది. వాణిజ్యం, వ్యాపారం, తయారీ, సేవా, ఐటీ వంటి అన్ని రంగాల కార్మికులకు ఈ ప్రయోజనాలు అందనున్నాయి. ఈ నిర్ణయం వల్ల కార్మికులు ఆరోగ్య రక్షణ, భద్రత వంటి ప్రయోజనాలు పొందొచ్చు. ఉద్యోగుల సంఖ్య 10 మందికి పైగా ఉండే అన్ని పరిశ్రమలకు ఈ కోడ్ వర్తిస్తుంది.

మరిన్ని కీలక నిర్ణయాలు

ఆర్పీఎఫ్ సర్వీసులకు గ్రూప్-ఎ హోదా కేటాయిస్తూ నిర్ణయం. ప్రధాని గ్రామ సడక్ యోజక మూడోవిడత పనులకు ఆమోదం. రూ.80,250 కోట్లతో లక్షా 25 వేల కి.మీ రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం. అంతర్రాష్ట్ర నదీ వివాదాల పరిష్కార చట్టసవరణ బిల్లుకు ఆమోదం.

## టీడీపీ ఇన్‌ఛార్జి బాధ్యతలు పరిటాల కుటుంబానికే

చెప్పారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులతో చర్చించి ఎవరు ఎక్కడ ఇన్చార్జ్‌గా ఉండాలో నిర్ణయించుకుని చంద్రబాబుకు తెలియజేస్తామని చెప్పారు. ఓ నాయకుడు ఇదే ధర్మవరంలో తాము మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదని.. అదే వ్యక్తి పార్టీని వీడి వెళ్లిపోయారని అన్నారు. అయితే కొందరు వస్తుంటారు.. పోతుంటారని, వారి గురించి పట్టించుకోనవసరం లేదని అన్నారు. తమకు చంద్రన్న మాటే శిరోధార్యమని అన్నారు. తమ కుటుంబ సభ్యులందరితోనూ చర్చించి ఇన్చార్జ్‌గా ఎవరు ఎక్కడ ఉండాలో నిర్ణయించుకుని చంద్రబాబుకు తెలియజేస్తామని ఆమె స్పష్టం చేశారు.

## నేటి నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు

చంద్రబాబు.. శ్వేతపత్రాలు విడుదల చేస్తామన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. శ్వేతపత్రాల్లో ఏం చెబుతారో వేచి చూస్తామని.. గతంలో తాము కూడా శ్వేతపత్రాలు విడుదల చేశామని గుర్తుచేశారు. అప్పుడూ.. ఇప్పుడూ సమాచారం ఇచ్చింది ఒకే అధికారులన్నారు.

సాగునీరు విషయంలో నిరంతర పర్యవేక్షణ వల్లే టీడీపీ హయాంలో ఎలాంటి ఇబ్బందులు రాలేదన్నారు చంద్రబాబు. తెలిపారు. గోదావరికి వరద ఉధృతి ఉన్నా.. పట్టిసీమ నీళ్లు ఇవ్వడంలో ఇప్పుడు ఆలస్యం జరిగిందన్నారు. పాలకులు-అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఇలాంటి ఇబ్బందులే వస్తాయన్నారు. హంద్రీనీవా ద్వారా నీళ్లు ఇవ్వడంతో ఆ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు చంద్రబాబు.

# విజయభాను సంపాదకీయం

## జీవరాశికి ముప్పు

ప్రపంచవ్యాప్తంగా మానవుల విధ్వంసకర చర్యల వల్ల జీవరాశులకు ప్రమాదం ఏర్పడిందనీ, తద్వారా అంతిమంగా మానవాళికి కూడా ముప్పేనని ప్రపంచ మూల్యాంకన నివేదిక చేసిన హెచ్చరికను తక్షణం తీవ్రంగా పరిగణించవలసి ఉన్నది. భూమిపై ఉన్న సుమారు ఎనభై లక్షల జంతు, వ ృక్ష, సూక్ష్మ జీవరాసులలో పది లక్షలు కొన్ని దశాబ్దాలలోనే అంతరించిపోయే ప్రమా దం ఏర్పడ్డది. ఈ అంతరిస్తున్న జీవాలలో బెంగాల్ టైగర్ కూడా ఉన్నది. గత కోటి సంవత్సరాలలో సగటున జీవరాసులు అంతరించిన దానికన్నా వందల రెట్లు వేగంగా జీవజాతులు నశించిపోతున్నాయి. తద్వారా మానవుల మనుగడకు కూడా ప్రమాదం ఏర్పడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా జీవ వైవిధ్యానికి, పర్యావరణానికి ఎటువంటి హాని జరుగుతున్నదో పరిశీలించి, అంచనావేయడానికి యాభై దేశాలకు చెందిన 145 మంది పరిశోధకులు సమిష్టి క ృషి సాగించి న ఫలితమే ఈ ప్రపంచ మూల్యాంకన నివేదిక. జీవవైవిధ్య, పర్యావరణ సేవల అంతర్‌ప్రభు త్వ విజ్ఞానశాస్త్ర విధాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం ప్యారిస్‌లో ఈ సంక్షిప్త నివేదిక విడుదలైంది. ఈ సందర్భంగా పరిశోధకులు వెల్లడించిన అభిప్రాయాలు కూడా విధ్వంసకర అభివ ృద్ధి విధానాల ప్రమాదాన్ని వివరించాయి. విధ్వంసకర ఆర్థిక విధానాల వల్ల వాతావరణ మార్పు, జీవరాశికి ప్రమాదం మొదలైనవి మనకు ఇప్పటికే అవగాహనకు వచ్చిన విషయాలే. అయితే ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలోని పరిస్థితులను సూక్ష్మస్థాయిలో వెల్లడించే పదిహేను వేల పరిశోధనా పత్రాలను మూడేండ్ల పాటు అధ్యయనం చేసిన మీదట తయారుచేసిన నివేదిక కను క దీనికి ప్రాధాన్యం ఏర్పడ్డది. మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడిన నేపథ్యంలో ఇటువంటి బ ృహత్ పరిశోధన అవసరమైంది. జీవరాసులు అంతరించిపోయే ఈ పరిస్థితికి మన పాలకులు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే ప్రధాన కారణం. శిలాజ ఇంధనాలను మండించడం, పారిశ్రామిక స్థాయి వ్యవసాయం, మితిమీరిన చేపల వేట, అడ్డగోలుగా గనులను తవ్వ డం, చెట్లను నరకడం జీవజాతులు విధ్వంసాని కి గల ప్రధాన కారణాలు. జీవుల మనుగడకు భరోసా ఇచ్చే తావులు ధ్వంసం కావడం వల్ల జీవరాశి అంతరిస్తున్నది. ఉదాహరణకు పగడా ల దీవుల విధ్వంసం వల్ల దానిపై ఆధారపడే మత్స్య సంపద నశిస్తున్నది. ఒకరకం జీవులు అంతరిస్తే అవి ఆధారంగా బతికే ఇతర జీవులు నశిస్తాయి. మొక్కలు నశిస్తే వాటిపై ఆధారపడే జంతువులు నశిస్తాయి. ఇట్లా ఆహార గొలుసు దెబ్బతిని ప్రాణికోటి అంతరిస్తుంది. కీటకాలు అంతరించడ వల్ల జరిగే ప్రమాదం గమనార్హమైనది. ఈ కీటకాల వల్ల మొక్కల్లో పరాగ సంప ర్కం జరుగుతుంది. పరాగసంపర్కం జరుగక పోతే పంటలు పండవు. ఆహారోత్పత్తి దెబ్బతిని మనుషులకూ ముప్పు ఏర్పడుతుంది. ప్రక ృతిలోని జీవరాసులన్నీ పరస్పర అనుసంధానం కలిగి ఉంటాయి. మానవులు మాత్రమే భూమి పై బతుకడం సాధ్యం కాదు. ప్రక ృతికి ఎక్కడైనా ముప్పు ఏర్పడితే దానికదే సర్దుబాటు చేసుకుంటుంది. అయితే ప్రక ృతికి స్వీయ చికిత్స చేసుకు నే సామర్థ్యాన్ని కూడా మానవులు తమ కార్యకలాపాల ద్వారా దెబ్బతీస్తున్నారని ఈ ప్రపంచ నివేదిక అధ్యక్షులలో ఒకరు, అర్జెంటీనాకు చెందిన పర్యావరణ వేత్త సాండ్రా డయాజ్ అభిప్రాయపడ్డారు. జీవ వైవిధ్యం మనందరి ఉమ్మడి వారసత్వ సంపద. ఇది మన జీవనానికి మద్దతునిస్తుంది. ఈ భద్రతా వల ఛిద్రమైపోతే మానవాళికి ప్రమాదం అని ఆమె హెచ్చరించారు. సకల జీవరాసులలోకెల్లా మానవుడు అత్యంత అభివ ృద్ధి చెందిన జీవి. అందువల్ల మానవులకు మిగతా జీవరాసులను కాపాడే నైతిక బాధ్యత ఉంటుంది. కానీ ఉన్నవాటిని ధ్వంసం చేయ డం చివరికి తన మనుగడకు తానే ముప్పు తెచ్చుకోవడం మూర?త్వం. ప్రపంచ మూల్యాంకన నివేదికను అమెరికా, రష్యా, చైనాతో సహా 130 దేశాలు ఆమోదించడం వల్ల ఈ పరిస్థితిలో మార్పు వస్తుందేమోననే ఆశ పుడుతున్నది. ఈ నివేదిక ఒక ఆశాజనకమైన అంశాన్ని కూడా బోధించింది. జీవరాశికి తద్వారా మానవాళికి ముప్పు ఏర్పడిందనేది వాస్తవమే అయినా, ఇంకా మానవులు తలుచుకుంటే ఈ ప్రమాదాన్ని అధిగమించవచ్చునని ఈ నివేదిక వివరించింది. స్థానికం నుంచి ప్రపంచ స్థాయి వరకు అంతా కలిసికట్టుగా పూనుకోవాలె. బ్రిటిష్ పర్యావరణ శాస్త్రవేత్త రాబర్ట్ వాట్సన్ చెప్పిన ప్రకారం- ప్రక ృతిని పరిరక్షించడం, పునరుద్ధరించడం సుస్థిర విధానాల ద్వారా సాధ్యమే. అయితే ఈ వినాశనానికి కారణమవుతున్న స్వార్థ శక్తులను ప్రజలు ఎదుర్కోవాలె. సాంకేతిక, ఆర్థిక, సామాజిక, రంగాలలో భారీ మార్పు రావాలె. మన వ్యవస్థల లో మార్పు తీసుకురావాలె.

---

## సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యాన 'గిరి ప్రదక్షిణ' పాదచార్లకు
# ఉచిత మెగా వైద్య శిబిరం




విశాఖపట్నం : చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, గాయత్రి పవర్ కన్వర్వేషన్ రీసెర్చ్ సెంటర్ మరియు ఎస్.వి.పవర్ సొల్యూషన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యాన ఈ నెల 15 సోమవారం సాయంత్రం నుండి సింహాచలం రోడ్డులోని భరత్‌నగర్ ప్రధాన రహదారిలో గిరి ప్రదక్షిణలో హాజరయ్యే పాదచారులకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నామని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు శీతారాం తెలిపారు. బుధవారం అక్కయ్యపాలెంలో జరిగిన ఫోరం సమావేశంలో డాక్టర్ గొండు శీతారాం మాట్లాడుతూ, సింహాచలం గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్న బాలలు, మధ్య వయస్కులు, పెద్దలకు వైద్య సేవలందించేందుకు తమ ఫోరం తన వంతు ప్రయత్నాన్ని చేస్తోందన్నారు. గాయత్రి పవర్ కన్వర్వేషన్ రీసెర్చ్ సెంటర్ అధినేత డాక్టర్ బి.ఆదిమూర్తి మాట్లాడుతూ పిల్లల సేవ, పెద్దలకు చేసే సేవలను దైవసేవలుగా భావించి ప్రతి ఏటా క్రమం తప్పకుండా గిరి ప్రదక్షిణ పాదచార్లకు ఉచిత మెగా వైద్య శిబిరాలు సింహాచలంలో నిర్వహిస్తూ వస్తున్నట్లు గుర్తు చేశారు.

ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ కె.జగ్గారావు మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొనే గిరిప్రదక్షిణ భక్తులకు ఉచితంగా అన్ని రకాల మందులతో పాటు నొప్పి నివారణకి, ఇతర వైద్య పరికరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు.

---

# గోస్తనీలో అక్రమ ఇసుక రవాణా



భీమునిపట్నం : భీమిలీ మండలం. నగరపాలెం పంచాయతీలో యదేచ్చగా ఇసుక అక్రమ రవాణా అవుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. పంచాయతీ పదవులు కు పోటిపడిన కొందరు పెద్ద మనుషులు ఊరు శ్రేయస్సు కోసము కూడా ఆలోచన చేయాలనీ వారు కోరుతున్నారు.

ఇప్పటికే నదీ జలాలు అడుగంటిపోయి బోరుబావులు పాడై పోవడంతో భూగర్భ జలాలు ఎండి పోయి నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు చెప్పారు. గ్రామాన్ని పరిరక్షణచేయవలసిన భాధ్యత గ్రామ ప్రజలు అందరిపైన వున్నది. ఇసుక వ్యాపారం వలన కొందరికి లాభం చేరుకూరుతుందే కానీ ఇసుక ఆపడం వలన ఊరందరికి లాభము చేకూరుతుందని చెపుతున్నారు.

గ్రామము లో ఉచితంగా ఇసుక తరిలిం చటము కరెక్ట్ కాదు దీని గురించి ఎన్నిసార్లు అధికారులు కు చెప్పిన ఎవరూ పట్టించు కోవడం లేదని, అధికారులు కూడా పట్టించుకోవడం లేదనీ వాపో తున్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి అక్రమ ఇసుక రవాణా ఆపించవలసినదిగా కోరుతున్నారు.

---

## కొండిబ గ్రామంలో పంచాయతీకు చెందిన రైతులకు వ్యవసాయ రుణాల పుణరుద్ధరణ



కొండిబ గ్రామంలో ఋణములు గురించి అవగాహన కల్పిస్తున్న కాశీపట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ నరసింహ రావు, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ బ్యాంకు

అనంతగిరి : మండలంలోని కొండిబ పంచాయతీలో కాశీపట్నం. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ నరసింహరావు, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, ఈ కార్యక్రమంను నిర్వహించారు. కాశీపట్నం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ద్వారా అందే సేవలను ప్రజలకు సవివరంగా వివరించారు. రైతులు ఇది వరకు తీసుకున్న వ్యవసాయ రుణాలు సకాలంలో చెల్లిస్తే తక్కువ వడ్డీ తో రుణాలు చెల్లించే అవకాశం లభి స్తుందని బ్రాంచి మేనేజరు నరసింహా రావు, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ ప్రజలకు తెలిపారు. ఈ కార్య క్రమంలో పెద్ద ఎత్తున స్థానిక గ్రామ ప్రజలు, అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ అధ్యక్షుడు గుజ్జెల మధుసూదన్, ఎస్‌బిఐ బిజినెస్ కరస్పాండెంట్ సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

---

## తెలుగు నాటక రంగ ఘనాపాటి పీసపాటి - నంది అవార్డు గ్రహీత తిరుపతినాయుడు



విజయనగరం : తెలుగు నాటక రంగ ఘనాపాటి పీసపాటి అని నంది అవార్డు గ్రహీత దాసరి తిరుపతి నాయుడు అన్నారు. బుధవారం ఉదయం కళా ప్రపూర్ణ, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత పీసపాటి నరసింహమూర్తి జయంతిని పురస్కరించుకుని ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో కొత్త అగ్రహారం గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడుతూ 1934లో కిళాంబి కృష్ణమాచార్యుల వద్ద శిష్యునిగా ప్రస్థానం ప్రారంభించి విదేశాల్లో మన తెలుగువారి ఖ్యాతిని దశదిశలా ఇనుమడింపచేసి గజారోహణ గౌరవాన్ని పొందారని, 1949లో గుంటూరులో జరిగిన అఖిల ఆంధ్ర పాండవ ఉద్యోగ విజయాల పోటీలలో కృష్ణుని పాత్రకు ఉత్తమ నటునిగా బహుమతి పొందారని, పౌరాణిక పద్యనాటకాలకు కొత్త ఒరవడిని సృష్టించారని అన్నారు. కార్యక్రమంలో ముందుగా వివిధ పౌరాణిక, పద్యనాటకాలనుండి పద్యాలను రాగయుక్తంగా ఆలపించారు. ఈ సందర్భంగా నంది అవార్డుతో పాటు రాష్ట్రంలో అనేక పురస్కారాలను పొందిన తిరుపతి నాయుడును సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్‌తో కలసి లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, ఎన్ టి ఆర్ పురస్కార గ్రహీత గెద్ద వరప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి సూర్యనారాయణ, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

---

## కవి సమయం

### జూదం

జీవితమే - ఓ జూదం
గెల్పు - ఓటమిల ఆట
బ్రతుకు బాట ప్రయణంలో
ఎన్నుకొన్న వృత్తి - ప్రవృత్తులలో
ప్రయోజకత్వమో! - అప్రయోజకత్వమో!
వృద్ధియో - వృధాయో!
స్థాపితమో! - సమఃస్థాపితమో! ...॥జీ॥
వృత్తి నిన్ను తిండి పెట్టకపోతేను
ప్రవృత్తికి వెల్తేను.
పాముకాటు వేసేనో!
పగడయ్యెకా, పాడెనో! ...॥జీ॥
ఈ అర్థాంగి అదృష్టమో!
నీ పిల్లల దురదృష్టమో!
నీలలాట తిలకమని
సరిపెట్టుకోవడమో! ...॥జీ॥
ఎదుగుదల ఉంటేను
ఎన్నుపోటుదారులు నిఘా లేసి ఉంటారు
తప్పద్రోవ చూపించి
నీ త్రోవను దోచుకొనేరు
ఆ, పరమార్థం తెల్సుకోలేకుంటే;
ఎదుటవాటి గెల్పుకు నాందివేసే వాడి
వైయ్యేవు
నీ బ్రతుకుబాట-ముళ్లు పోదాయెను ..॥జీ॥

రచయిత
యల్.సిద్ధు

---


# పంచాంగం

మాసం : ఆషాఢ; తిథి : దశమి తె.3.38; స్వాతి రా.7.19; రా.వ.12.46ల 2.19.
గురువారం 11-07 -2019

**మేషం** : :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు.సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. స్త్రీలకు అకాల భోజనం వల్ల ఆరోగ్యంలో ఇబ్బందులు తప్పవు. ఎదుటివారితో మితంగా సంభా షించడం మంచిది. **వృషభం** : పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. కిరణా, ఫ్యాన్సీ, వ్యాపారులకు కలిసివచ్చేకాలం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ ఏకాగ్రత అవసరం. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. ప్రైవేటు సంస్థలలో పొదుపు చేయటం మంచిదికాదని గమనించండి. **మిధునం** : దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊపిరి పీల్చుకుంటారు. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ప్రయాణాలు అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నిరుద్యోగులు ఊహాగానాలతో కాలం వ్యర్థం చేయకండి. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. **కర్కాటకం** : మత్స్య కోళ్ళ వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. కుటుంబీకులతో కలిసి విందు వినోదాలలో పాల్గొంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయుయత్నాలు ఫలిస్తాయి. సోదరీ, సోదరుల మధ్య సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. స్త్రీలకు ఆడంబరాలకు పోయి సమస్యలు తెచ్చుకోకండి. **సింహం** : ఆర్థికంగా బాగుగా స్థిరపడతారు. రాజకీయ నాయకులు, తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. దైవ దర్శనాలలో చురుకుగా పాల్గొంటారు. ఖర్చులు అధికం. వైవాహిక జీవితంలో అనుకోని చికాకులు తలెత్తుటకు ఆస్కారం ఉంది. కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. **కన్య** : హోటల్ తినుబండ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. స్త్రీలకు పనివారితో సమస్యలు తలెత్తుతాయి. కాని వేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో పొదుపు చేయడం మంచిది కాదని గమనించండి. ప్రముఖులను కలుసుకుంటారు. అతిధి మర్యాదలు బాగుగా నిర్వహిస్తారు. **తుల** :స్త్రీలకు ఇరుగు పొరుగు వారి నుంచి సమస్యలు తలెత్తుతాయి. మీ సంతానం మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులు తప్పవు. కొబ్బరి, పండ్లు, పూలు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో జయం చేకూరుతుంది. **వృశ్చికం** : మీ రాక బంధువులకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి అధికమవుతుంది. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళకువ అవసరం. దైవ సేవా కార్య క్రమాలలో పాల్గొంటారు. మీ ఉన్నతిని చాటుకోవడం కోసం ధనం బాగా ఖర్చు చేస్తారు. నిస్పృహలకు లోనవుతారు. ఖర్చులు అధికమవుతాయి. **ధనుస్సు**: బంధువుల రాకపోకలు అధిక మవుతాయి. హోటల్ వ్యాపారు లకు లాభదాయకంగా ఉంటుంది. స్త్రీలకు షాపింగ్ వ్యవహారాల్లో మెళకువ అవసరం. ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం అధిక సమయం వేచి ఉండాల్సి వస్తుంది. సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. విదేశాల నుంచి అప్తుల రాక సంతోషాన్ని కలిగిస్తుంది. **మకరం** : నిరుద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది. మిత్రుల కలయికతో మనశ్శాంతి చేకూరుతుంది. మీ అవసరాలకు ధనం సర్దుబాటు కాగలదు. వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. సంఘంలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభి స్తాయి. **కుంభం** : ధనమూలక సమస్యలు ఒక కొలికివస్తాయి. వాయిదా పడిన పనులు ఎట్టకేలకు పూర్తి చేస్తారు. విద్యార్థులకు ప్రేమ వ్యవ హారాల్లో భంగపాటు తప్పదు. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. పదవులు సభ్యత్వాలు, బాద్యతలు స్వీకరిస్తారు. ఖర్చులు అంచనాలను మించు తాయి. విలా సాలకు బాగా వ్యయం చేస్తారు. **మీనం** : వస్త్ర వ్యాపా రులు పనివారలను ఓ కంట కని పెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. వాతా వరణంలో మార్పు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. ఆలయాలను సందర్శిస్తారు. రాజ కీయ నాయకులకు ఎదుటవారిని గమనించి ఎత్తుకు పై ఎత్తు వేసి ముందుకు సాగండి. ఇతరుల తప్పి దాలకు సైతం మీరే బాధ్యత వహించాల్సి వస్తుంది.. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం.

---

# బాబాను దర్శించిన యోగులు




**శ్రీ సుబ్బరాయ మహోదయులు**

వారు ఆ పుస్తకాన్ని చూసి అటువంటి అనుభూతులు తనకెన్నో కలిగినాయని చెప్పారు. ఆ పుస్తకంలోని సన్నివేశాలన్నీ నిజంగా జరిగినవే అని కూడా అన్నారు. ఒకసారి గురూజీ అనుచరులు కొందరు కలిసి వారిని షిరిడీ యాత్రకు తీసుకునివెళ్ళారు. ఒక మెర్సిడెస్ కారులో వెనుకసీటులో వారిని ఒక్కరినే కూర్చొనబెట్టి ముందుసీట్లో తీర్థయాత్ర ఏర్పాటుచేసిన వ్యక్తి, కారు డ్రైవర్ కూర్చున్నారు. ఆ కారు వెనుక మరి రెండు మెర్సిడెస్ కార్లు, నాలుగు అంబాసిడర్ కార్లు, ఒక మినీబస్ మిగిలిన భక్తులతో వస్తున్నాయి. ఒక గంట ప్రయాణం తరువాత ఆ యోగి వెనుకకు తిరిగి కూడా వస్తున్న వాహన బృందాన్ని చూసి, తనకు ప్రత్యేకంగా ఇంత సుఖంగా షిరిడీయాత్ర ఎందుకు సంభవమయింది అని ఆలోచింపసాగారు. వెంటనే ఆయన కళ్ళను చేతులతో కప్పుకున్నారు. అప్పుడు తాను క్రితం జన్మలో బొంబాయి నుండి షిరిడీకి ఎనిమిదిసార్లు నడిచి వెళ్ళినట్లుగా ద్యోతకమయింది. ఆయన క్రితం జన్మలో పడిన శ్రమకు ప్రతిఫలంగా ఈ సుఖ ప్రయాణభాగ్యం కలిగిందని అప్పుడు బాబా ఆయనకు చెప్పారు.

గురూజీ ' ఈ కొండల్లో ఒక సాధువు ఉన్నాడు. ఆయన నన్ను పిలుస్తున్నాడు. కొంచెం ఆహారం సిద్ధంగా ఉంచండి. మనం ఆయన దగ్గరకు వెళ్ళి ఆయనకు ఈ ఆహారం అందించి వద్దాము' అని కార్లన్నీ ఒకచోట ఆపించారు. ఎగుడుదిగుడుగా ఉన్న బాటపై 20 నిముషాలు నడిచి వెళితే క్రింద నాలుగైదు చిన్నగుహలు ఉన్నాయి. అక్కడ ఒ సాధువు ఆరుగురు శిష్యులతో ఉన్నారు! గురూజీ సాధువు పాదాలకు నమస్కరించి తమని ఎందుకు రమ్మన్నారని గురూజీ ఆ సాధువును అడిగారు. ఆయన ఏదో చెప్పారు. అది ఎవరికీ అర్థం కాలేదు. అక్కడ సాధువు ఉన్నట్లు గురూజీకి ఎలా తెలిసిందా అని అందరికీ ఎంతో ఆశ్చర్యం కలిగింది!

ఆ యోగివర్యులు జ్యోతిషశాస్త్రంలో దిట్ట. ఆయన మా అమ్మగారి జాతక చక్రం పరీక్షించి, ఆమె గురుదశను చూడదని, 1995 సంవత్సరం తరువాత ఆమెకు ఏమయినా కావచ్చునని ఆయన వెల్లడించారు. మరికొందరు జ్యోతిష్యులు కూడా ఆమె జాతకం చూసి ఆమె జీవితకాలం 60సంవత్సరాలు మాత్రమే అని చెప్పారు. మా అమ్మగారి ఆయుర్ధాయం గురించి ఏమయినా చేయమని గురూజీని పదేపదే ప్రాథేయపడ్డారు. ఆయన కొంచెంసేపు కళ్ళు మూసుకుని, ఆమె జాతకంలో గురుదశ చూసే అవకాశమే లేదని ఉద్ఘాటించారు. నేను కదలకుండా ఏదైనా దోవచూపమన్నాను. దానికి సమాధానంగా ఆయన 'స్వామిని ప్రార్థిస్తూ, ఉండు, వేరే మార్గం లేదు' అని చెప్పారు. అప్పటినుండి ప్రతిరోజు, ప్రతి సందర్భంలోను అమ్మను దీర్ఘాయుష్యురాలుగా దీవించమని స్వామితో ప్రార్థనల ద్వారా మొరపెట్టుకొంటూ ఉన్నాను. అప్పుడప్పుడూ స్వామి దయ పొందటానికి నా ప్రార్థన సరిపోతుందా అని సంశయం కలుగుతూ ఉండేది. రెండు సంవత్సరాల తరువాత ఒకసారి నాకు ఒక కల వచ్చింది. ఆ కలలో స్వామి చక్కగా ఒక కుర్చీలో కూర్చొని ఉన్నారు. వరుసగా తన దగ్గరకు ఎంతోమంది జనం వస్తుండగా స్వామి వారందరికీ వరాలు, బహుమతులు ప్రసాదిస్తున్నారు. స్వామి నన్ను చూసి 'నీకు ఏం కావాలి?' అని అడిగి ఆయనే వెంటనే 'ఎప్పుడూ అమ్మ ఆయుష్షు, అమ్మ ఆయుష్షు, ఆయుష్షు ఇచ్చాను పో' అన్నారు! ఇప్పుడు మా అమ్మ వయస్సు 75 సంవత్సరాలు. స్వామి దయవల్ల ఆమె ఎంతో ఆరోగ్యంగా, ఆనందంగా ఉంది. నాకు స్వామి దివ్యసన్నిధికి దారి చూపినవారు యోగివర్యులు శ్రీ సుబ్బారావు గురూజీ. ఆయన సాన్నిహిత్యం ఏర్పడటము, ఇప్పుడు నిరంతరము సాయి భక్తుల సత్సాంగత్యంలో ఉంటూ, సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ఉండటం ఇదంతా బాబా అనుగ్రహం అనటంలో ఎటువంటి సందేహం లేదు అంటరు. మెకానికల్ ఇంజనీర్, ప్రశాంతి సొసైటీ సభ్యులు శ్రీ సతీష్ దేశాయ్ మహోదయులు

...సశేషం



బాబ్జి

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## కమిషనర్ 10వవార్డులో పర్యటన

భీమునిపట్నం : తగరపువలస 10వ వార్డులో జివిఎంసి కమిషనర్ గోవిందరావు సిబ్బంది పర్యటించారు.ఎక్కడ చూసినా డ్రైనేజీ సమస్య,కాలువలు సరిగా కట్టకపోవడం వల్ల ఎక్కడ నీరు అక్కడే ఆగిపోతుందని కమిషనర్ అన్నారు. వార్డులో అనేక సమస్యలు ఉన్నాయనీ,కొళాయిలు రెండు రోజులకొకసారి వస్తుందనీ, చాలా చిన్నగా దార రావడం తో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వార్డు అధ్యక్షుడు వెంకటరావు, తెడ్లాపు అప్పలరాజు, నరేంద్ర, నీలాతి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి,చిల్ల భాస్కర్ రెడ్డి,జి.వి.రమణ, బింగి హరి కిరణ్ రెడ్డి, జీరు సుజాత,పందిరి విజయ్, చిప్పాడ వెంకటేష్,ప్రమీల, రామయమ్మ,, జీరు భారతి రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అయ్యా.. మా పిల్లల భవిష్యత్తుకు
## తగిన న్యాయం చేయండి
**మల్లాడి కృష్ణారావును వేడుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

యానాం : యానాం ప్రజా ప్రతినిధి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రివర్యులు మల్లాడి కృష్ణారావుకి విన్నవించుకుంటున్నది ఏమనగా అయ్యా యానాంలో ఉన్నటువంటి మదర్‌థెరిసా పోస్టు గ్రాడ్యుయేట్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, జిఎన్ఎం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు అయిన మేము తెలియజేస్తుంది ఏమనగా 2018-2019 విద్యా సంవత్సరంనకు గాను పాఠ్య పుస్తకాల నిమిత్తం మా పిల్లల వద్ద ఉపాధ్యాయులు అయినటువంటి సవరం ప్రకాష్ మరియు గొలుగుల విజయలక్ష్మి మేడం సుమారు లక్ష రూపాయలు పైగా వసూలు చేయడం జరిగింది. మా పిల్లల మొదటి సంవత్సరం విద్య పూర్తి అయ్యి పరీక్షల సమయం దగ్గరికి వస్తున్న సమయంలో ఇప్పటివరకు పాఠ్య పుస్తకాలు అందుబాటులో లేవు. ఈ విషయం కొరకు ఎవరిని సంప్రదించాలో తెలియక మకు తెలియజేసుకుంటున్నాము. మా పిల్లలకు ప్రారంభ దశలో ఇలా జరగడం వారి భవిష్యత్తు పట్ల భయాన్ని కలిగిస్తుంది. యానాంలో నర్సింగ్ చదివే సదుపాయం కోసం మీరు ఎంతగానో కృషి చేశారు. ఈ విషయమై వారిరువురిని అడిగితే మా పిల్లల పట్ల కక్ష సాధింపు చర్యలు చేపడతారు అని భయంతో మీకు తెలియజేస్తున్నాము. ఈ విషయమై విచారణ జరిపి మా పిల్లల భవిష్యత్తుకు తగిన న్యాయం చేస్తారని కోరుకుంటున్నాము.

## వృద్ధులకు వైఎస్సార్ పింఛను పంపిణీ



విశాఖపట్నం : గాజువాక నియోజకవర్గ పరిధి 50వవార్డు వాంబే కాలనీలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, జిల్లా నాయకులు దొడ్డి రమణ ఆధ్వర్యంలో పెరిగిన వైఎస్సార్ పింఛను కానుక అర్హులైన పింఛనుదారులకు అందించడం జరిగింది. ఈ కార్యరకమంలో జిల్లా నాయకులు దొడ్డి రమణ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు ఇచ్చే పింఛను 2 వేల నుండి 3 వేల వరకు పెంచుకుంటూపోతాను అని ఇచ్చిన హామీ మేరకు ఈనెల నుండి రూ.2,250లు పెంచి ఈ నెల నుండి అందించడం జరుగుతుందని అన్నారు. వచ్చే నెల నుండి ప్రతి నెల 1వతేదీకి పింఛను అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి రమణ, మంత్రి మంజుల, మణికంఠ, లోకనాథం, లక్ష్మి, జివియంసి సిబ్బంది కొల్లు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### రోజు రోజుకి జనాభా పెరుగుతున్న తరుణంలో
## మానవుడు సామాజిక బాధ్యతలను విస్మరించ కూడదు
**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్‌రఫీ**

విశాఖపట్నం : నానాటికి పెరుగుతున్న జనాభా.. తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు ఆయా సమస్యలపై అవగాహణ కలిగించేందుకు ప్రతి ఏటా జూలై 11వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవాన్ని" నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగుదలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో దీనిని ప్రారంభించింది. మనం మన సాంప్రదాయాన్నీ, మన సంస్కృతిని ఎలాగైతే పండుగలను చేసుకుంటున్నామో అదే విధంగా మన సమాజాన్ని మన దేశాన్ని ప్రేమిస్తూ దినోత్సవాల ద్వారా గత స్మృతులను జ్ఞాపకం చేసుకోవడమే కాకుండా ప్రజల్లో అవగాహణ కల్పిస్తూ చరిత్ర తెలుసుకొని మన జీవిత విధానము సరియైన మార్గం లో సాగించడమే దినోత్సవాల ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.నానాటికీ పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లుగా ప్రక ృతి వనరులు తరిగిపోతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు రీఛార్జి చేసుకునేందుకు, లేదా సహజ వనరుల్ని పొదుపుగా వాడుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి. ప్రకృతి వనరుల ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహణ కల్పిస్తూ, పర్యావరణాన్ని కాపాడుకునేలా చేయాలి. లేకపోతె రాబోయే రోజు ల్లో తీవ్రమైన పరిణామలు సంభవిస్తాయని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలియజేశారు. జనాభా పెరుగుదల వల్ల చాలా మందికి... ఆహారం దొరకడం లేదు. పిల్లలకు సరైన పౌష్టికాహారం అందటం లేదు... అనేక మంది పిల్లలు... ఆకలితో చని పోతున్నారని మనకు సర్వేల ద్వారా తెలుస్తుంది దీనంతటికీ కారణం జనాభా పెరుగుదల! ప్రస్తుతం జనాభా పెరుగుతోంది కాని ఆహార ఉత్పత్తులు పెరగడం లేదు. అవనిపై జనాభా కోట్లాదిగా పెరిగి పోతోంది. అందుకే చాలామందికి తిండి దొరకడం కష్టమై పోతోంది. కాబట్టి ఈ విషయంలో ప్రజల్ని చ్కైతన్యవంతం చేయడానికి సమాజంలో అన్ని వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు విసృతంగా పనిచేయాలి.

### ఈనెల 12న తొలి ఏకాదశి రోజున
## మహాశివునికి సహస్ర ఘట్టాభిషేకం

సబ్బవరం : గొర్లెవానిపాలెం గ్రామంలో శ్రీరమా కోదండరామ స్వామి ఆలయంలో ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున 12వ తేదీన శుక్రవారం రోజున వరుణదేవుని కరుణ కోసం మహాశివునికి సహస్ర ఘట్టాభిషేకం చేయబడునని ఆలయ ధర్మకర్త గొర్లె అచ్చెంనాయుడు బుధవారం విలేకర్లకు తెలిపారు. సకాలంలో వర్షాలు కురవక పోవడంతో వరుణుని కృప కోసం మహాశివునికి సహస్ర ఘట్టాభిషేకం చేస్తున్నామని తెలిపారు. తొలి ఏకాదశి రోజున మహావిష్ణువునికి 1000 బిందెల నీళ్లతో స్వామి వారికి జలాభి షేకం చేయబడునని తెలిపారు. ఇది లోక కళ్యాణం కోసమేనని ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండడం కోసమే చేస్తున్నామని తెలిపారు. కావున భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొంటారని కోరుచున్నాం. ఏకాదశి రోజున అందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

### బజాజ్ ట్విన్స్ 110 సిసి,
## 110 సిసి ఆన్‌రోడ్



విజయనగరం: భారతదేశ అగ్రశ్రేణి ఆటోమొబైల్ తయారీ సంస్థబజాజ్ సరికొత్త 100 హెచ్.గేర్, సి.ట.ఇ110 సిసి ట్విన్స్‌ను బుధవారం నగరంలో స్టేషన్ రోడ్డు నందువిజయనగరం డిఎస్పీ టి.సూర్య శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 ఏళ్ళ క్రితం కేవలం స్కూటర్ తప్ప మరో బైక్‌ని చూడలేదని పోలీస్, ఫారెస్ట్ శాఖల సిబ్బంది వాటినే వాడేవారని కాలానుగుణంగా బజాన్ నూతన ఆవిష్కరణలతో ముందుకుపోతున్నాదనిఅ్నరు. శ్రీకృషాఎణ బజాజ్ అధినే ఎం. సుధాకర్ మాట్లాడుతూ సరికొత్త ప్లాటినా సిసి100 వాహనాలు మైలేజ్‌లోనూ ధరలోనూ సౌకర్యవంతమైన ప్రయాణంలోనూ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సంర్భంగా నగరంలోను బజాజ్‌కు తయారీ సంస్థ నుంచి వచ్చిన అవార్డులను డిఎస్పీ చేతుల మీదుగా సిబ్బంది గ్రహించారు. ఈ కార్యక్రమంలో షోరూంలో ముందజలో ఉన్న జగదీష్, మురళీ తదితరులను మెమెంటోలతో సత్కరించారు.

## హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా ర్యాలీ



విశాఖపట్నం : జులై 1 నుండి 15 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ వారు ఆరిలోవలో తమ ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ ద్వారా బుధవారం నాడు భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీకృష్ణ పురంలోని బాలయోగి గురుకులం కు చెందిన 600 మంది విద్యార్థులు ప్రిన్సిపాల్ కోటేశ్వర రావు నేతృత్వం లో బానర్లు, స్లోగన్లు, స్వచ్ఛ భారత్ నినాదాలతో పైనాపిల్ కాలనీ వరకు పాదయాత్ర చేసి, కాలనీ వాసులతో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్డీఐ సీనియరు మేనేజరు మహేష్ మాట్లాడుతూ, పిల్లల వయసు నుండే స్వచ్ఛతపై అవగాహన కలిగివుంటే, వారు త్రికరణ శుద్ధిగా అమలుచేసి, ఉత్తమ క్రమశిక్షణ గల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. నేడు విద్యార్థులు వేస్తున్న చిరు అడుగులే రేపటి స్వచ్ఛ భారతానికి విజయ ప్రతీకలని సీనియర్ మేనేజరు పల్లి శ్రీనివాస రావు ఉద్ఘాటించారు.విద్యార్థులకు ఉపయోగపడేలా స్వచ్ఛత కిట్లను మేనేజరు కిరణ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్డీఐ ప్రిన్సిపాల్ నరసింహ దాసు, పాఠశాల అధ్యాపకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చిట్టివలస జ్యూట్ మిల్ సమస్య సంపూర్ణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలి - జనసేన

భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ సమస్య సంపూర్ణ పరిష్కారానికి చర్యలు చేపట్టాల ని కార్మికుల మనోభావాలు దెబ్బతీస్తూ, వారి పొట్టను కొట్టి, వారి ఆకలి చావులు నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం కు ప్రజలే తగు గుణపాఠం చెప్పారనీ, జనసేన పార్టీ ఎన్నో నిరాహారదీక్షలు, విశాఖ కలెక్టర్ కార్యాలయం కి లాంగ్ మార్చ్ చేసి కార్మికుల తరుపున పోరాడి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టింది అన్నారు. కార్మికులకు రావల్సిన పాత బకాయిలు చెలింపులో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవ అభినందనీయమని జనసేన నాయకులు అలివర్ రాయ్ అన్నారు. అలాగే మిల్లును పునః ప్రారంభం దిశగా కూడా యాజమాన్యం, ప్రభుత్వం కలసి ప్రణాళిక రూపొందించాలనీ పాత కార్మికులను తిరిగి నియమించి, అర్హు లైన నిరుద్యోగ యువతకు మిల్లు ద్వారా ఉపాధి కల్పించా లని. తక్షణమే మిల్లు పునఃప్రారంభం కోసం కావాల్సిన 50 కోట్ల రూపా యలు విడుదల చేసి యాజమాన్యం మిల్లు ఆస్తులను అమ్మ కుండా చర్యలు తీసుకోవాలని జనసేన డిమాండ్ చేస్తుందని అన్నారు.

## జాగృతి సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ - కందర్ప సుజాత



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక జాగృతి పరస్పర సహాయ సహకార సొసైటీలో బుధవారం జాగృతి సొసైటీ ఆడిటర్ సమక్షంలోపాలక వర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

జాగృతి మేనేజింగ్ డైరెక్టర్ కె.రామకృష్ణ ఈ నెల 2వ తేదీన అకాలమృతి చెందడంతో సొసైటీ కార్యక్రమాలు సజావుగా నిర్వహించుటకు వారి లక్ష్యాలను, ఆశ యాలను ముందుకు తీసుకు వెళ్లగలిగే సామర్థ్యం ఉన్న వ్యక్తి జాగృతి మేక్స్‌లో 2007నుండి 2011వ సంవత్సరం వరకు నాలుగు సంవత్సరాలు మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసి అనుభవం ఉండి ఛీఫ్‌మేనేజర్‌గా సొసైటీకి సేవలందిస్తున్న కందర్ప సుజాతను మేనేజింగ్ డైరెక్టర్‌గా పాలకవర్గ సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జాగృతి సొసైటీ ముఖ్య కార్య నిర్వహణాధికారిగా కుమారి కె.ఎల్.ఎన్ మౌక్తికను నియమించారు.

అదేవిధంగా జాగృతి సొసైటీ దాని అనుబంధ సంస్థల కార్యకలాపాలను, ఆర్థిక విషయాలను పారదర్శకంగా జరిగే విధంగా బోర్డ్ పాలక వర్గం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులుగా వడ్లమాని సుధాకర్ (ఆడిటర్) ఇంజపూరి జయకృష్ణ (సిఏ) దీన వాహి సార్వభౌమారావు (అడ్వకేట్ హైదరాబాద్) వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్యం (సిఈఓ,సుఫల జాగృతి, చోడవరం నియమించుకోవడం జరిగింది.

### బేడ జంగాలకు కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలని
## స్పీకరు తమ్మినేని సీతారాంకి ప్రాతినిధ్యం



పరవాడ : జంగం కులంలో ఉపకులమైన బేడ (బుడగ)జంగం కులస్తులకు గతములో మాదిరిగానే ఎస్‌సి ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని జె .సి .శర్మ ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసినందున వెంటనే ఇప్పటివరకు రాజ కుల దృవీకరణ పత్రాలు పొందలేని వారి కి తక్షణము ఇవ్వాలని శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాం గార్కి రాష్ట్ర బేడ జంగం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ధూపం సత్యం, కొరుపోలు గంగాధర్ కోరారు. వీరితోపాటు సంఘం న్యాయ సలహాదారుడు నల్లకాంతం గణపతిరావు, నంది సుర్యారావులు పాల్గొన్నారు. అనంతరము కార్యదర్శి కోరుపోలు గంగాదర్ మాట్లడుతూ మీము అందజేసినవినతికి స్పీకర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఇందుకు సంబందించిన చర్యలు చేపడతా మన్నారనీ పేర్కొన్నారు.

## ఘనంగా స్వచ్ఛభారత్ పక్షోత్సవాలు



ములగాడ : జీవీఎంసీ మరియు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ యాజమాన్యం కలిపి స్వచ్ఛభారత్‌లో భాగంగా పక్షోత్సవాలను స్థానిక 49 వ వార్డు మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపం దగ్గర నుండి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులు గణబాబు పాల్గొని ఈ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌కు దేశం మొత్తం మీద మంచి అవగాహనతో ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటిస్తున్నారని దీనిలో భాగంగానే పారిశ్రామిక ప్రాంతంలో జీవీఎంసీ అధికారులతో పాటు హెచ్పీసీఎల్ యాజమాన్యం ప్రజలకు స్వచ్ఛభారత్ పై అవగాహన కల్పిస్తూ మరింత ముందుకు సాగుతున్నారని ఈ అవగాహనతో ప్రజల్లో మరింత పరిశుభ్రత పై పూర్తి అవగాహన కలుగుతుందని తద్వారా మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకుని తడి పొడి చెత్తను పారిశుద్ధ్య సిబ్బందికి వేరువేరుగా ఇచ్చి వారికి సహకరించాలని ఆయన కోరారు ఈ ర్యాలీ జీవీఎంసీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మల్కాపురంలో ప్రారంభ మైన ఈ ర్యాలీ శ్రీహరిపురం హెచ్పిసిఎల్ సంస్థకు చెందిన యారాడ పార్క్ కాలనీ వరకు సాగి ఈ కాలనీలో సంస్థల అధి కారులు సిబ్బందితో స్వచ్ఛభారత్ పాటించి రోడ్లను పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు హెచ్పీసీఎల్ అధికారులు చీఫ్ జనరల్ మేనేజర్ రతన్ రాజు యు.వి.శర్మ కాళీ ప్రసాద్ ఉపాధ్యా యులు విద్యార్థులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కిక్ బాక్సింగ్ విజేతలకు
## పలక రవి పదివేలు సహాయం



అనకాపల్లి : నేషనల్ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో పాల్గొన్న పది మంది విద్యార్దులకు పలక ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పదివేలరూపాయలు విరాళాన్ని బుధవారం అందజేసింది. ట్రస్ట్ చైర్మన్ పలక రవి ఈ నగదును అందజేసారు.

గత నెల 16 నుంచి 23 వరకు హరియానాలో నేషలన్ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. అనకాపల్లి నుంచి ఈ పోటీలలో పది మంది క్రీడా కారులు పాల్గొన్నారు. వారిని అభినందిస్తూ ఈనగదును పలక రవి అందజేయడం జరిగింది. భవిష్యత్‌లో గోల్డ్‌మెడల్ సాదించాలని అనకాపల్లికి మంచి పేరు తీసుకురావాలని,

ఈసందర్భంగా ఆయన ఆకాంక్షిం చారు. వారు తల్లిదండ్రులను అభినందించారు. కోచ్ ఉమాను సత్కరించారు.

### పందుల నియంత్రణ చర్యలకు
## విఘాతం కలిగిస్తే క్రిమినల్ చర్యలు
**కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ**



విజయనగరం : పట్టణంలో కార్పొరేషన్ చేపడుతున్న పందుల నియంత్రణ చర్యలకు పందుల పెంపకం దారులందరూ సహకరిం చాలని కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఎస్. వర్మ అన్నారు. నియం త్రణ చర్యలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుం టామని తెలియజేశారు. ఆయన ఛాంబర్‌లో పందుల పెంపకందారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో పట్టణానికి దూరంగా పందులను తీసుకుని వెళ్లాలని ఆదేశించారు. లేనిపక్షంలో షూటర్స్, ఇతర మార్గాల ద్వారా పందుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటామన్నారు. పందుల నియంత్రణ విషయంలో వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. పట్టణంలో రోజురోజుకు పందుల సంఖ్య పెరుగుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్నాయన్నారు. ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల ప్రకారం పందుల నియంత్రణే ధ్యేయంగా పనిచేస్తు న్నామన్నారు. ఇందులో భాగంగా పందుల పెంపకందారులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టణానికి దూరంగా వాటి సంరక్షణకు సంబంధించిన చర్యలపై వివరించడం జరిగిందన్నారు. పట్టణానికి దూరంగా పందులను పెంచితే కార్పొరేషన్ తరపున కావాల్సిన సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంహెచ్ఓ డా.ప్రణీత, పర్యావరణ ఇంజనీర్ వెంకటరమణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు కేటాయించడానికి ఇండ్ల ఎంపిక సర్వే



విజయనగరం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియమిస్తున్న వాలంటీర్లకు ఇండ్లను కేటాయించేందుకు పట్టణంలో ప్రత్యేకంగా సర్వే నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎస్.ఎస్.వర్మ తెలియజేశారు. సర్వేకు సంబంధించి కార్పొరేషన్ సమావేశ మందిరంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 వార్డులకు 40 మంది సిబ్బందిని సర్వే నిమిత్తం ఏర్పాటు చేసామన్నారు. సదరు సిబ్బంది ప్రతీ వార్డులో అపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి 150 ఇండ్లతో జాబితాలను అలాగే అర్బన్‌కు సంబంధించి 100 ఇళ్లతో జాబితాలను, స్లమ్ ఏరియాకు సంబంధించి 50 ఇళ్లతో కూడిన జాబితాలను తయారు చేసి అందజేసేందుకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. వార్డులో ఇందుకు సంబంధించి ప్రతీ జాబితాలో ఇంట్లోని యజమాని ఫోన్ నెంబరు, ఆధార్ నెంబర్‌ను నమోదు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. కార్పొరేషన్ కేటాయించిన ఇళ్లకు సంబంధించి ప్రభుత్వ సేవలను కొత్తగా నియమించబోయే వాలంటీర్ నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ హరిదాసు, టిపిఓ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఫీజుల పేరుతో వేధింపు తగదు

### ఇమ్మనుయేల్ ఫార్మసీ కళాశాల ఆవరణలో ధర్నా



భీమునిపట్నం : మహారాజుపేట వద్ద ఉన్న ఇమ్మనుయేల్ ఫార్మసీ కళాశాల వద్ద వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం ఆద్వర్యంలో బుదవారం కళాశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు యాజమాన్యం స్పెషల్ ఫీజుల పేరుతో విధ్యార్థులను వేదిస్తొందని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది ఏడాది నుంచి కూడా ఆ కళాశాలలో చదువుతున్న 7 గురు విద్యార్థులకు బి ఫార్మసీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా డబ్బులు కోసం వేధిస్తున్నరు దీనితో ఆ విద్యార్దులు పై చదువుల ప్రవేశానికి ఇబ్బంది కలిగింది విద్యార్థులకు జరిగిన అన్యాయం గురించి అడిగి ధర్నా చేసిన యాజమాన్యంలో కదలిక రాలేదు ఇలాంటి పరిస్థితి ఎ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏటువంటి ఇబ్బంది కలగ కోడదని లక్ష్మి వారం కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు, భీమిలి యువజన విభాగం అధ్యక్షుడు భింగి.హరికిరణ్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు,విద్యార్థి విభాగం భీమిలి అధ్యక్షుడు కొయ్య రామకృష్ణ, ౦౩ సెల్ అధ్యక్షుడు పందిరి విజయ్,వి. రమణ రెడ్డి విద్యార్థి యువజన విభాగం నాయకులూ శిల్ల వంశి రెడ్డి, భారత్ రెడ్డి, పృథువిరాజ్,కె. రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన మున్సిపాలిటీ ఆశీలు వేలం పాట

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీ ఆశీలు వేలం పాట గతంలో కన్నా రూ.5లక్షలు పెరిగిందని మున్సిపల్ కమిషనర్ పి.సింహాచలం తెలిపారు. నూతన మున్సిపాలిటీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. గత ఏడాది రూ.16లక్షల 50వేలు ఉండగా ఇప్పటికే మూడు నెలల 10 రోజులు గడిచిపోవడంతో కేవలం 8 నెలల 20 రోజులకు మాత్రమే వేలం పాట నిర్వహించారు. ఈ పాటను రూ.12లక్షల నుంచి ప్రారంభించారు. గుర్రం కాసులనాయుడు రూ.16.2వేల ఒక్క రూపాయికి పాట పాడి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు, బెజవాడ నాగేశ్వరరావు, ఎం.సత్యనారాయణ, జానకి అర్జున, గంధం శివ, మహేష్, రేఖ వాసు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

కోటవురట్ల : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని కోటవురట్ల ఎస్సై మధుసూధనరావు కోరారు. కోటవురట్ల పోలీసుశాఖ ఆధ్వర్యంలో చౌడువాడ పాఠశాలలో మొక్కలు నాటారు. బాదం, జామ, దానిమ్మ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కల పెంపకాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో మొక్కలు నాటడం వల్ల భవిష్యత్‌లో మంచి గాలి, చల్లని వాతావరణం ఉంటుందన్నారు. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఎస్.రామునాయుడు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా జడ్జి మజ్జి బబిత



శ్రీకాకుళం : ఈ నెల 13 వ తారీఖున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు శ్రీకాకుళం జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు మజ్జి బబిత తెలిపారు. బుధవారం జిల్లా జడ్జి ఛాంబరులో పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు వారి ఆదేశాలననుసరించి నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సెక్షన్-138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్టు కేసులు , మోటారు యాక్సిడెంట్ కేసులు, , ఫ్యామిలీ కోర్టు కేసులు, లేబర్ కేసులు, ఎలక్ట్రిసిటీ మరియు వాటర్ బిల్లు కేసులు, ప్రభుత్వ భూసేకరణ కేసులు, బ్యాంకు కేసులు, సివిల్ కేసులు, రెవెన్యూ కేసులు, ఇతర రెవెన్యూ కేసులు, సర్వీసు మేటర్స్ (పే అండ్ అలవెన్స్ మరియు రిటైర్ మెంట్ బెనిఫిట్ కు సంబంధించినవి), పాత పెండింగ్ కేసులు మరియు ప్రి లిటిగేషన్ కేసులను, సివిల్, ఇతర తగాదాలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు శ్రీకాకుళం న్యాయ సేవా సదన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయం, జిల్లా కోర్టుల సముదాయము ఆవరణలో మరియు జిల్లాలో ఉన్న ఇతర కోర్టుల సముదాయములలో కూడా రాజీ చేయబడతాయని తెలిపారు. ఆరోజు ఉదయం 10.30 గం.లకు లోక్ అదాలత్ కార్యక్రమం ప్రారంభమౌతుందని తెలిపారు. మొత్తం 1100 కేసులు గుర్తించబడ్డాయని, 1055 కేసులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు. జిల్లా న్యా.యసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవితో కలసి జాతీయ లోక్ అదాలత్ గోడ పత్రికను విడుదల చేసారు.

# రామ్ కుమార్ అద్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదుపై అవగాహ కర్యక్రమం



అన్నవరం.... తూ.గో.జిల్లా : ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో గల బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో చిలుకూరి. రామ్ కుమార్ అధ్యక్షతన సభ్యత్వ నమోదుపై నాలుగు మండలాల వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మాల కొండయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి సభ్యత్వ కర్యక్రమం ఏవిధంగా జరుగుతుంది అని వివరాలు అడిగి తేలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ నేను రాజకీయాలకు అతీతంగా సమాజ సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని ఇప్పటికే తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులతో మాట్లాడి తక్షణము పరిష్కారం చూపించానని, కొన్ని సమస్యలను తన సొంత డబ్బులతో పరిష్కారం చూపించానని ప్రజల అండదండలు తనకు అందిస్తే ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధమని తాను చేసిన సేవా కార్యక్రమాలతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులైన అనేకమంది తన సమక్షంలో పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు తన ఆధ్వర్యంలో మూడు రోజుల్లోనే నియోజ కవర్గం వ్యాప్తంగా దాదాపుగా 2,300 సభ్యత్వాలను నమోదు చేశామని రాబోయే నెల రోజుల్లో 30 నుండి 35 వేల సభ్యత్వ నమోదులు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని దేశ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకొని బీజేపీకి అండగా ఉండాలని కోరారు.ఈ కర్యక్రమంలో కర్రీ దర్మరాజు, పడాల.నాగు, తవ్వల.నగేష్,గంటా. బాలుదోర,కందా. వీరస్వామి, గొర్లి.రాజుబాబు,అరున్, కుమార్,ప్రకాష్, అప్పలరాజు, టి.గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ వ్యవస్థద్వారా కాలతీత నివారణ



యానాం : యానాం నియోజవర్గంలో రెవిన్యూ డిపార్ట్మెంట్ ద్వారా ప్రజలకు ఇచ్చే కులము ,ఆదాయం ,నివాసం తదితర పత్రాలను ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకొని ఆన్లైన్ ద్వారాప్రజలు పొందేందుకు సంబంధించిన రెవిన్యూ ఆన్లైన్ పోర్టల్ బుధవారం స్థానిక సర్వ శిక్ష అభియాన్ సమావేశపు హాలులో ప్రారంభించిన పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆన్లైన్ సిస్టం ఆంధ్రప్రదేశ్ లో గత 13 సంవత్సరాల నుంచి అమలులో ఉందని పుదుచ్చేరిలో జూలై 1 నుండి ఈ సిస్టం అమల్లోకి వచ్చిందని సిస్టం వలన ప్రజలకు కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని అయితే ఈ సిస్టం ప్రజలకు అలవాటయ్యే వరకు కొత్త సిస్టం, పాత సిస్టం కూడా అధికారులు అమలు చేయాలన్నారు .ఈ సిస్టం వలన ప్రజలకు సమయం వృధా కాకుండా ఎవరు ప్రాంతాలనుండి వారు ఆన్లైన్లో ఈ పత్రాలను అప్లై చేసుకోవచ్చు అని అన్నారు .ఈ ఆన్లైన్ సిస్టం వలన ఎటువంటి బోగస్ పత్రాలు ఇవ్వడానికి వీలుపడదని అన్నారు .రెవెన్యూ అధికారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సమయములో ఈ పత్రాలను జారీ చేయాలన్నారు .నిరుద్యోగులకు ఉపాధి కొరకు తీర ప్రాంత గ్రామాల్లో ఈ ఆన్లైన్ సిస్టం సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు . అదేవిధంగా విద్యార్థుల ఉన్నత విద్య కొరకు ఇంజనీరింగ్ కళాశాల ,ఎమ్మెస్ ఆర్గానిక్ కెమిస్ట్రీ ,డిప్లమో సివిల్ ఇంజనీరింగ్ ,తీర ప్రాంతాల విద్యార్థులు అభివృద్ధి కొరకు గిరి యం పేట లో జూనియర్ కళాశాల తదితర వాటిని ఏర్పాటు చేశాను అన్నారు .త్వరలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటకంగా 5 స్టార్ హోటల్ తదితర వాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా యానం నియోజవర్గంలో చిన్న పరిశ్రమలను చేస్తున్నట్లు తెలిపారు అనంతరం ప్రజలకు ఆన్లైన్లో ఇచ్చిన రెవెన్యూ సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా ,డిప్యూటీ తహసీల్దార్లు సత్యనారాయణన్ ,జయచంద్రన్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రషీద్ తదితరులు పాల్గొన్నారు .

# నేటి నుండి గ్రామవాలంటర్లీకు ఇంటర్వ్యూలు



పరవాడ : పరవాడ మండలములో గ్రామ వాలంటర్లీకు ఇంటర్వ్యూలును నేడు నుండి జరిగితాయనీ పంచాయితీవిస్తరణాఅదికారి హేమసుందర్ పేర్కొన్నారు .బుదవారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ మండలములోని గ్రామవాలంటర్లీ కోసము ఇటీవలే దరఖాస్తుచేసుకున్నవాళ్ళకి నేడు నుండి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామనీ అయన తెలిపారు.అందులో బాగంగా గురువారము భరణికం,పి.బోనంగి పంచాయితీలుకు సంబందించి వాలంటర్లీకొరకుదరఖాస్తు చేసికున్నవారికి మండలపరిషత్ కార్యలయంలో ఉదయం10గంటలు నుండి సాయంత్రము 5 గంటలువరకు రెండుబృందాలుతోకలిసి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారనీ హేమసుందర్ తెలిపారు.

## కాత్రేనికోనలో ఎస్సైగా సత్యనారాయణరెడ్డి



కాత్రేనికోన : కాత్రేనికోన మండలం లో ఎస్సై గా సత్యనారాయణ రెడ్డి బుధవారం తెల్లవారుజామున4.30 కు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం భాద్యతలు స్వీకరించిన ఎస్సై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంరికి న్యాయం చేసే విధంగా వ్యవహరిస్తానని తెలిపారు. నూతనంగా వచ్చిన ఎస్సై సత్యనారాయణ రెడ్డి ని పలువురు కలిశారు.

# బాల్య వివాహం చట్ట రీత్యా నేరం

### తిరుపతి అర్బన్ జిల్లా యస్.పి కె.కె.యన్.అన్బురాజన్

చిరుప్రాయంలోనే
చిన్ని మనసును
తుడిపెయకండి.



తిరుపతి: బుధవారం తిరుపతి రేణిగుంట సబ్-డివిజన్ శక్తి టీం కు పోలీస్ కమాండ్ కంట్రోల్ డయల్ 100 నుండి రేణిగుంట మండలం సూరప్పకసం గ్రామంలో బాల్య వివాహము జరుగుతున్నదని సమాచారం అందినది. సమాచారం అందుకున్న రేనిగుంట శక్తి టీం సిబ్బంది వెంటనే బయలుదేరి సూరప్పకసం గ్రామానికి వెళ్లి బాల్య వివాహం కొరకై ఏర్పాటులో ఉన్న యస్.నాగేశ్వరి వయసు 15 సంవత్సరము, తండ్రి లక్షణ్, బాల్య వివాహాన్ని ఆపి వారి తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాలికను వారి తల్లిదండ్రులను గాజులమండ్య పోలీస్ స్టేషన్ నందు అప్పగించడం జరిగినది.

ఈ సందర్బంగా తిరుపతి అర్బన్ జిల్లా యస్.పి కె.కె.యన్.అన్బురాజన్ మాట్లాడుతూ బాల్య వివాహం చట్ట పరంగా నేరం అని, అంతే కాకుండా అతి చిన్న వయసులో పిల్లలకు వివాహం చేయడం వలన శారీరకంగామానసికంగా ఎదుగుదల లేకుండా ఉండటం వలన చాలా సమస్యలు ఏర్పడతాయని దీనివల్ల మానసికంగా మనోవేదన చెంది అనుకోని సంఘటనులు ఏర్పడుతాయని, అన్నారు.

బాల్య వివాహం చేసుకొన్నా, చేయడానికి ప్రయత్నించినా, మరియు ప్రేరేపించినా చట్ట ప్రకారం అందరూ భాదిత వహించాలని కావున ఇలాంటి బాల్య వివాహాలను ప్రొత్సహించరాదని ప్రజలు కూడా ఇలాంటి విషయాలపై స్పందించి పోలీస్ వారికి సమాచారం ఇచ్చి సహకరించవలసినదిగా కోరుచూ సకాలములో స్పందించి బాల్య వివాహాన్ని ఆపి ఒక మంచి పని చేసిన రేణిగుంట శక్తి టీం సిబ్బందిని అబినందిస్తూ రివార్డ్ ప్రకటించటం జరిగింది.

# ఆశ్రమ పాఠశాలలు పర్యటన పరిశీలన పాఠశాలలో మంచి నీటి కొరత



అనంతగిరి : మండల కేంద్రంలో గల ఆశ్రమ బాలికల 1 ఆశ్రమ పాఠశాల బాలికల 2 మరియు కొత్తవలస బాలుర ఆశ్రమ పాఠశాల్లో పర్యటించి అమ్మ గుడి కార్యక్రమంపై విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ అమ్మ ఒడి పథకం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పత్రిక చేయాలని ప్రైవేటు పాఠశాలలకు వర్తింపచేయ కూడదని. ఈ సందర్భంగా అనంతగిరి ఎంపిటిసి దీసరి గరాజు అన్నారు.

అమ్మఒడి పథకం ప్రయివేటు పాఠశాలలకు కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు అన్నారు

**ఆశ్రమ పాఠశాల 2 లో సమస్యలు ;**

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు 475 మంది ఉన్నారని వారికి మంచినీటి ట్యాంకు ఒకటే కలదు ఈ పాఠశాలలో 1, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నది, స్నానాలకు విద్యార్థులు ఆరుబయట కు వెళ్ళవలసి వస్తుంది 2, తరగతి గదులు కొరత ఉన్నది 3, మరుగుదొడ్లు పదమూడు ఉండగా అందలో నాలుగు రూములు మాత్రమే పనిచేస్తున్నాయి విద్యార్థుల కు 32 స్నానం గదులు అవసరం ఉన్నా అన్నిలేవు , ఉపాధ్యాయుల కొరత ,

లెక్కలు, తెలుగు ,హిందీ, ఎన్ఎస్, భర్తీ చేయవలసి ఉన్నది కొత్తవలస బాలురు ఆశ్రమ పాఠశాలలో 414 మంది విద్యార్థులు ఉండగా వారికి సరిపడ్డా గదులు లేవు 10:రూములు మాత్రమే ఉన్నాయి డైనింగ్ హాలు అవసరం ఉన్నది స్నానాలగదులురలేవు. ఉపాధ్యా యులకు స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలి ఈ కార్యక్రమంలో అనంతగిరి మాజీ ఎంపిటిసి దీసరి గంగరాజు,. జన్ని సుబ్బారావు, కం దుల పూర్ణ ,నందు, బి, దేవుడు, పాల్గొన్నారు,

## అవినీతి రహిత పారదర్శక పాలన అందిద్దాం

### తుడా వీసీ గిరీషా



తిరుపతి : తుడా పరిధిలో జరుగుతున్నటువంటి మాస్టర్ ప్లాన్లు, వాటి అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు అవినీతి రహిత పాలనను అందించేందుకు అధికారులు అన్ని విధాలా కృషి చేయాలనిసిద్ధంగా తుడా వీసీ అధికారులు సూచించారు. బుధవారం స్థానిక తుడా కార్యాలయంలో తుడా కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరీషా మాట్లాడుతూ తుడా పరిధి లో ఉన్నటువంటి మాష్టర్ ప్లాన్ లో మేజర్ రోడ్లకు సంబంధించి రాళ్లు నాటించాలని అధికారులు సూచించారు. ఇలా రాళ్లు నాటించడం వల్ల ప్రజలకు తుడా మాష్టర్ ప్లాన్ పై ఒక అవగాహన వస్తుందన్నారు . కొంత మంది రైతుల భూముల్లో ఈ రాళ్ళు నాటించడం వలన రైతులు ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన పనిలేదన్నారు. తుడా పరిధిలో ప్లాట్లు కొనుక్కుని వాళ్లు కూడా మోసగాళ్ల మాటలు నమ్మవద్దని, ప్రజలందరి కి పారదర్శకంగా, అవినీతి రహిత పాలన అందించాలనే ముఖ్యమంత్రి ఆదేశం మేరకు ఈ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే కార్యాలయంలో ఉన్నటువంటి ఫైళ్లను ముందు వచ్చినవి ముందు అనే విధంగా పూర్తిగా ఫైళ్లు క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. అలాగే తుడా కు సంబంధించిన భూములు వివరాలకు సంబంధించి గూగుల్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. వెబ్సైట్లో కూడా తుడా వివరాలు అప్లోడ్ చేయాలని అధికారులు సూచించారు . ఈ సమావేశంలో తుడా సెక్రటరీ రామసుబ్బారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి, ఏ పీ ఓ శ్రీనివాసులు రెడ్డి , బిల్డింగ్ ఆఫీసర్స్ , తుడా అధికారులు పాల్గొన్నారు.

# బాలికల అనారోగ్య సమస్యలపై నిరంతర వైద్య శిబిరాలు : డా. సతీష్




కాకినాడ: స్థానిక పి.ఆర్. ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థినులందరికి అనారోగ్య సమస్యలపై సంబంధిత వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిభిరాలను ప్రతీనెల నిర్వహిస్తామని రోటరీ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు డా. సతీష్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం బాలాజిచెరువుదగ్గర ఉన్న పి.ఆర్. బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిభిరాన్ని క్లబ్ పూర్వాధ్యక్షులు అప్పసాని కృష్ణకుమారి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటైన సభలో డా. సతీష్ మాట్లాడుతూ 130 సం॥ చరిత్ర గలిగిన ఈ పాఠశాల అభివృద్ధికి తమ క్లబ్ హ్యాపీస్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన పూర్తిచేయగా ఆరోగ్య అంశాలపై దృష్టిపెట్టామన్నారు. ఈనెల బాలికలకు నెలవారిసమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలను పరిష్కరించేందుకు అక్షరా హాస్పటల్ అధినేత డా. ఎన్. గాయత్రి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆగస్టుమాసంలో దంత మరియు కంటి పరీక్షలు సెప్టెంబర్ మాసంలో చర్మవ్యాధులపై ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతీనెల వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

డా. గాయత్రి మాట్లాడుతూ బయటకి చెప్పుకోలేని అనేక వైద్యపరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పర్కిరానికి సూచనలు చేయడమేకాక వైద్యపరంగా అసరమైన సహకారం అందిస్తామన్నారు. గోల్డెన్ జూబ్లీక్లబ్‌లో సభ్యత్వం స్వీకరించిన తనకు తొలి ఆరోగ్యసేవ చేసేకార్యక్రమాన్ని కల్పించిన క్లబ్ కార్యవర్గానికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. హ్యాపీస్కూల్స్ ప్రాజెక్టు చైర్మన్ చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ సఖి లయన్స్ క్లబ్ సహాకరంతో శానిటరీ ప్యాడ్స్‌ను ఉచితంగా 6నుండి 10వ తరగతి విద్యార్థినులకు అందజేస్తున్నామని తెలిపారు. పాఠశాలలో ఫ్యాన్స్ మరియు విద్యుత్ సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించడం జరిగిదని వివరించారు. క్లబ్ కార్యదర్శి అజయ్‌రెడ్డి హ్యాపీస్కూల్స్ ప్రాజెక్టుకు యాభైవేల నూటపదాహార్లు విరాళాన్ని ప్రకటించారు.

ముఖ్యఅతిధిగా పాల్గొన్న అప్పసాని కృష్ణకుమారి మాట్లాడుతూ బాలికల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించడం మంచి విషయమని దీనివల్ల పిల్లల్లో నెలకొన్న అనేక అపోహలు మరియు సందేహాలను నివృత్తిచేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. క్లబ్ అధ్యక్షులు డా. సతీష్ వైద్యులు కావడంతో వైద్యపరమైన అనేక సమస్యల పరిష్కారానికి సంబంధిత వైద్యులను బాగస్వామ్యంచేస్తు మరిన్ని మెడికల్ క్యాపులను నిర్వహించాల్సిందిగా సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సి.హెచ్. సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల తమ పాఠశాలలో జరిగిన ఒక సంఘటనను సభదృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థిని పేరెంట్స్ వచ్చి తమ పిల్లకు కొద్దిరోజులు సెలవు ఇప్పించవల్సిందిగా కోరారని మంతిలీ సమస్యల పరిష్కారానికి వైద్యపరీక్షలు చేయించదల్చామని చెప్పారని అన్నారు. నగరంలో నిష్ణాతులైన వైద్యులు పాఠశాల వేదికగా వైద్యశిభిరాలు నిర్వహించడం అందుకు గోల్డెన్ జూబ్లీ క్లబ్ ముందుకు రావడం పిల్లలకు అదృష్టంగా భావిస్తున్నానని తెలుపుతూ ధన్యవాదాలు చెప్పారు.

కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అజయ్ రెడ్డి, కోశాధికారి మాచారెడ్డి, నేతి నాగేశ్వరరావు, నాగిరెడ్డి, లంక సాయిబాబుతోపాటు క్లబ్ సభ్యులు పలువురు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామ వాలంటీర్‌ల ఇంటర్వ్యూలు

కాకినాడ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహనరెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగకల్పన లక్ష్యంగారూపొందించిన గ్రామవాలంటీర్ ఎంపికలు తూర్పుగోదావరి జిల్లాలో గురువారం నుండి జరగనున్నాయి.ఇప్పటికే నిరుద్యోగ యువత తమ ధరఖాస్తులను నమోదు చేసుకోగా మండలాల వారీగా ఎంపికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది.జిల్లాలో 69 మండలాలు ఉండగా 1106 గ్రామ పంచాయితీలు ,7మున్సిపాలిటీలు, 2,నగరపాలక సంస్థలు,12 నగర పంచాయితీలు ఉన్నాయి.గ్రామ జనాభా ఆధారంగా వాలంటీర్ల నియామకం ఉంటుంది.50 ఇళ్ళకు ఒక వాలంటీర్ చొప్పున ఆగ్రామ పరిధిలోని ఇళ్ళన సంఖ్యను బట్టి గ్రామ వాలంటీర్ల అవసరం ఏర్పడుతుంది. ఒక్కొక్క గ్రామానికి సుమారు100 వరకు గ్రామ వాలంటీర్‌ల నియామకం అవసరం ఏర్పడుతుంది. నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీలలో గ్రామ వాలంటీర్ల ఎంపికకు ఇంటర్ మీడియట్,పంచాయితీలో ఏజన్సీలలో 10వతరగతి కనీస అవసరతగా ప్రభుత్వం నిర్ణయించింది.ఒక్కొక్క వాలంటీర్‌కు రూ.5వేలు గౌరవ వేతనం నిర్ణయించగా ఎంపికలు ఈనెల 11నుండి 22వతేదీ వరకు నిర్వహిస్తారు.అనంతరం నియామక ఉత్తర్వులతో పాటు ప్రత్యేక శిక్షణ వీరికి అందిస్తారు.

# ప్రభుత్వానికి అండగా వైఎస్సార్ యువసేన



కాకినాడ: అవినీతిలేని సుపరిపాలన అందించే దిశగా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహనరెడ్డి మహాసంకల్పంతో ముందుకు వెళుతున్నారని ప్రభుత్వానికి వైఎస్సార్ యువసేన అండగా నిలుస్తుందని యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఉంగరాల లక్ష్మణరావు,రాష్ట్రఅధికార ప్రతినిధి ఉంగరాలసతీష్ తెలిపారు.డా.వైఎస్సార్ యువసేన రాష్ట్ర సమావేశంబుధవారం కాకినాడ ఆర్అండ్‌బి అతిధిగృహంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ యువసేన 2002లో ఏర్పడి దివంగత మహానేత డా. వైఎస్సార్ పాదయాత్రలో అడుగడుగునా సేవలు అందించడం జరిగిందన్నారు.వైఎస్సార్ ప్రభుత్వలక్ష్యాలను నెరవేర్చేదిశగా నేటి ముఖ్యమంత్రి జగన్ చేపడుతున్న చర్యలకు తామంతా తోడ్పాటు నందిస్తామని తెలియజేసారు. ప్రభుత్వ పధకాలను వాటిఫలాలను పార్టీలకతీతంగా లబ్ధిదారులకు చేరేందుకు కృషిచేసిప్రభుత్వానికి, మంచి పేరు తెచ్చేందుకు తోడ్పాటు నందిస్తామన్నారు. ఒక్కొక్క జిల్లా నుండి 10వేలవంతున రాష్ట్ర వ్యాప్తంగా 1లక్షా 30వేల మందిని యువసేనను తయారు చేసి 2024 ఎన్నికలలో జగన్ మరలా ముఖ్యమంత్రి అయ్యేందుకు కృషి చేస్తామన్నారు.సమావేశంలో 13జిల్లాల నుండి తరలి వచ్చినవైఎస్సార్ యువసేన ప్రతినిధులకు దిశనిర్ధేశం,తమ లక్ష్యాలు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు పెంటా ఈశ్వర్,జిలల్లా అధ్యక్షులు వేగేశ్ణ వెంకట కృష్ణంరాజు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రాధాన్యత మెరుగు



కోటవురట్ల: ప్రభుత్వ పాఠశాలలో ప్రాధాన్యత మెరుగుపడిందని వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు అన్నారు. తంగేడు గ్రామంలో బుధవారం విద్యార్థులనుకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా అమ్మఒడి పథకం ద్వారా ఏడాదికి రూ.15వేల నగదు తల్లి ఖాతాలో జమా అవుతుందన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నర్సీపట్నం: బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే రోలుగుంట మండలం రత్నంపేట గ్రామానికి చెందిన బి. చిరంజీవి(41), నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామానికి చెందిన ముమ్మిన తాతబ్బాయి(68) అనే మామా అల్లుడు ఇద్దరు వేములపూడిలోని హాస్టల్‌లో చదువుతున్న చిరంజీవి కుమార్తెను చూసేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బలిఘట్టం బైపాస్ వద్ద తుని నుంచి వస్తున్న టిప్పర్ బైక్‌ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన వారిద్దరిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తాతబ్బాయి చికిత్స పొందుతూ మృతి చెందగా చిరంజీవి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. నర్సీపట్నం టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కధంతొక్కిన అంగన్ వాడీలు- కలెక్టరేట్ ముట్టడి

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్



కాకినాడ: అంగన్‌వాడీలను ప్రభుత్వోగులుగా గుర్తించాలని పెన్షన్‌తో కూడిన రిటైర్డ్ మెంట్ ,ప్రయోజనములు కల్పించాలని అమ్మఒడి పధకాన్ని అంగన్ వాడీ పిల్లలకు వర్తింప చేయాలని ఏపీ అంగన్ వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్ వాడీలు కధం తొక్కారు. కాకినాడ కలక్టరేట్ కార్యాలయం ముట్ట డించారు. ఈమేరకు బుధవారం యూనియన్ పిలుపు మేరకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కలక్టరేట్‌కు తరలి వచ్చి ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి, జిల్లా అధ్యక్షులు దువ్వాశేషుబాజ్జి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షమంది అంగన్ వాడీ వర్కర్లు హెల్పర్లు,మినీ వర్కర్లు, అనేక సేవలు అందిస్తూ మాతా శిశు మరణాల నివారించడం,ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన జాబ్ చేస్తున్నారని అన్నారు.కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అంగన్ వాడీలకు పెంచిన వెయ్యి రూ వేతనం ఎంత మాత్రం ఆమోద యోగ్యం కాదన్నారు.60సం॥లు దాటిన అంగన్ వాడీ పదవీ విరమణ తర్వాత దుర్భరజీవితం గడుపుతున్నారని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పదవీ విరమణ ప్రయోజనాలు, పెన్షన్‌లు కల్పించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అంగన్ వాడీలకు వేతనాలు పెంచినట్లు ప్రకటించినా రాష్ట్రంలో ఎక్కడా అమలు కాలేదన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీలను నిర్లక్ష్యం చేసిందని,జూలై10 అంగన్ వాడీ కోరికల దినం సందర్భంగా అంగన్‌వాడీ ప్రయోజనాలను కాపాడాలన్నారు. ఐసిడిఎస్‌ను ప్రయివేటీకరించ రాదన్నారు.తమ డిమాండ్‌లు తక్షణం పరిక్షరించా లన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు కె.కృష్ణవేణి ,ప్రధానకార్యదర్శి. ఇ.చంద్రా వతి, అధిక సంఖ్యలో అంగన్ వాడీలు పాల్గొన్నారు.

# సత్యదేవ జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. రత్నగిరిపై గల సత్యదేవ అతిధి గ ృహంలో జరిగిన యూనియన్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షునిగా బి.వి. క ృష్ణ (ఎన్ టి.వి) ప్రధానకార్యదర్శిగా కొల్లు బాబూరావు (హెచ్.ఎం.టి.వి) ఉపాధ్యాయునిగా రౌతు ప్రసాద్ (విజయభాను) సహకార్యదర్శిగా కె.ఎల్.రాజు (స్టూడియో ఎన్) కోశాధికారిగా తోలెం సతీష్ (మహా టి.వి) కార్యవర్గసభ్యులుగా రాజాన రాజేష్, నక్కా బ్రహ్మరాజు లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం మాట్లాడుతూ సంఘం అభివ ృద్ధికి తమవంతు క ృషి చేస్తామని తెలుపగా నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో సంఘసభ్యులు టి.వి 5 రవి,పదిలం.బెన్నబాబు,ఎస్.వి.బి. జగదీష్,ఎన్. శ్రీహరగోపాల్, కొల్లు.శివ,చల్లా ప్రసాద్,పోల్నాటి హరి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుంచి ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి



చోడవరంః విద్యార్ధులు పాఠశాల స్థాయి నుంచి ఉత్తమ లక్ష్యాలు ఏర్పరచుకుని వాటిని సాధించేం దుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని, దానికి ప్రభుత్వం నుంచి అన్నిరకాలుగా సహాయ సహకారాలు ఉంటాయని వై.సి.పి. నాయకులు, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోదరుడు పప్పల జయదేవ్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్ధులకు బుధవారం సైకిళ్ళ పంపిణీ కార్యక్ర ‍మం చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి.శేషగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జయదేవ్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా సైకిళ్ళను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్ధులకు పిలుపునిచ్చారు. అలాగే ఈ ఏడాది కొత్తగా 180 మంది విద్యార్ధులు పాఠశాలలో చేరేందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన వివిధ స్థాయిలలో ఉత్తీర్ణులైన విద్యార్ధులకు ఆయన చేతుల మీదుగా సర్టిఫికేట్‌లు ప్రధానం చేసి, విద్యార్ధులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయినిఎం.వి.లక్ష్మిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిరిశోళ్ళ ఆదిగణపతినాయుడు, విద్యా కమిటీ ఛైర్మన్ కర్రి సత్యారావు, భూతనాధు రామారావు, వై.సి.పి మండలపార్టీ అధ్యక్షులు పల్లా నర్సింగరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ కుమార్ అద్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదుపై అవగాహ కర్యక్రమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో గల బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో చిలుకూరి. రామ్ కుమార్ అధ్యక్షతన సభ్యత్వ నమోదుపై నాలుగు మండలాల వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మాల కొండయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి సభ్యత్వ కర్యక్రమం ఏవిధంగా జరుగుతుంది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ నేను రాజకీయాలకు అతీతంగా సమాజ సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని ఇప్పటికే తన ద ృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులతో మాట్లాడి తక్షణము పరిష్కారం చూపించానని, కొన్ని సమస్యలను తన సొంత డబ్బులతో పరిష్కారం చూపించానని ప్రజల అండదండలు తనకు అందిస్తే ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధమని తాను చేసిన సేవా కార్యక్రమాలతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులైన అనేకమంది తన సమక్షంలో పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు తన ఆధ్వర్యంలో మూడు రోజుల్లోనే నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపుగా 2,300 సభ్యత్వాలను నమోదు చేశామని రాబోయే నెల రోజుల్లో 30 నుండి 35 వేల సభ్యత్వ నమోదులు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని దేశ అభివ ృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకొని బీజేపీకి అండగా ఉండాలని కోరారు.ఈ కర్యక్రమంలో కర్రీ దర్మరాజు,పడాల.నాగు, తవ్వల.నగేష్, గంటా. బాలుదోర,కందా.వీరస్వామి, గొర్లి. రాజుబాబు, అరున్, కుమార్,ప్రకాష్, అప్పలరాజు, టి.గిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల ఆరాధ్య దైవం వైయస్ఆర్ - కరెళ్ళ





అన్నవరం: తూ.గో.జిల్లా బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో కీ.శే.డా.వైయస్.రాజశేఖర్ రెడ్డి 70వ జయంతిని పురష్కరించుకొని తుని ప్రశాంతి నిలయంలో వైయస్ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కరెళ్ళ.గణపతిరావు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యులు పడుతున్న కష్టాలను ద ృష్టిలో ఉంచుకొని 429 జీవో ద్వారా గ్రామీణ వైద్యులకు కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ క్రింద ఆయా జిల్లాల ఏరియా ఆసుపత్రిలో సుమారు 1,000 గంటలు శిక్షణను ఇచ్చారు.కానీ దివంగత నేత మరణానంతరం అప్పటి ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం గ్రామీణ వైద్యుల కొరకు 469 జీవో ఇచ్చింది కానీ అమలుకు నోచుకోలేదు.కావున ఇప్పటికైనా గ్రామీణ వైద్యుల ఆకాంక్షను ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్.జగన్మోహన్ రెడ్డి గారు అప్పటి జీవో 429 యధా ప్రకారం ప్రకారం అమలుపరచి కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ పొందిన వారికి పరీక్షలు పెట్టి దానిలో ఉత్తీర్ణత పొందిన వారికి తగిన గుర్తింపును ఇస్తారని,అలాగే మిగిలిన గ్రామీణ వైద్యులకు అదే జీవో ప్రకారం శిక్షణ తరగతులు ప్రారంభిస్తారని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు మరియు పెద్ద ఎత్తున గ్రామీణ వైద్యులు పాల్గొని దివంగత నేతకు ఘన నివాళులు అర్పించారు.



# అభివ ృద్ధి పనులను పరిశీలించిన మంత్రి మల్లాడి

యానాం: నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కోట్ల రూపాయలతో అభివ ృద్ధి చేస్తున్న అభివ ృద్ధి పనులను బుధవారం ఉదయం పరిశీలించిన పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు .ఈ సందర్భంగా న్యూ బస్టాండ్ నుండి అంబేద్కర్ నగర్ వరకు అభివ ృద్ధి చేస్తున్న డ్రైనేజీ, రోడ్ల పనులను అదేవిధంగా కనకాల పేట లో నిర్మించబోయే మినీ ఇండోర్ స్టేడియం స్థలమును సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు .ఈ పనులన్నియు త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామదాసు ,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

### వంద మీటర్ల విభాగంలో

# ద్యుతీచంద్‌కు స్వర్ణం

**రాష్ట్రపతి అభినందనలు**



దిల్లీ: భారత స్ప్రింటర్ ద్యుతిచంద్ మహిళల వంద మీటర్ల పరుగు విభాగంలో స్వర్ణం సొంతం చేసుకుంది. ఇటలీలోని నేపుల్స్‌లో జరుగుతున్న 30వ వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో మంగళవారం ఆమె ఈ ఘనతను సాధించింది. ఇందులో ఇదే భారత్‌కు మొదటి స్వర్ణం కావడం విశేషం. ఇప్పటి వరకు యూనివర్సిటీ గేమ్స్‌లో 100మీటర్ల విభాగంలో భారత్ నుంచి ఎవ్వరూ ఫైనల్స్ వరకు చేరుకోలేదు. మన దేశం నుంచి స్వర్ణం సాధించిన మొదటి మహిళగా ఆమె చరిత్ర సృష్టించింది. ఫైనల్స్‌లో 11.32 సెకన్ల సమయంలో ఆమె పరుగు పూర్తి చేసింది. ఈ విజయంతో పాటు ద్యుతి గతంలో రెండు ఏషియన్ గేమ్స్‌లో రెండు స్వర్ణాలు కూడా సాధించింది.

ఈ విజయం సాధించిన ఆమెకు భారత రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ట్విటర్‌లో అభినందనలు తెలియజేశారు. ఈ ఎడిషన్‌లో మొదటి పతకం సాధించిన నిన్ను చూసి దేశం గర్విస్తోందని కోవింద్ పేర్కొన్నారు. ఈ కృషి ఇలాగే కొనసాగించి ఒలంపిక్స్‌లో ప్రతిభ చాటాలని ఆయన పేర్కొన్నారు. దీనికి ఆమె ధన్యవాదాలు తెలుపుతూ, ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించేందుకు తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఎన్నో ఏళ్ల కఠోర శ్రమ, అందరి ఆశీస్సులతోనే యూనివర్సిటీ గేమ్స్‌లో స్వర్ణం సాధించగలిగానన్నారు. ఈ సందర్భంగా ఆమె ట్విటర్‌లో ఫొటోలు పోస్టు చేస్తూ, తనను ఎంత వెనక్కి లాగితే అంత బలంగా దూసుకువస్తానని ఓ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చారు. స్వలింగ సంపర్కాన్ని సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యలతో ఆమె వార్తల్లోకి ఎక్కిన విషయం తెలిసిందే.

# పోరాడి ఓడిన భారత్

**టోర్నీనుంచి నిష్క్రమణ .. ఆదుకున్నట్లే కనిపించిన పంత్**

**ఫైనల్‌కు చేరుకున్న న్యూజిలాండ్**



మాంచెస్టర్ : టాప్‌ఆర్డర్ 5 పరుగులకే కుప్పకూలింది. ఆదుకున్నట్లే కనిపించిన పంత్ (32), పాండ్య (32) వెంటవెంటనే పెవిలియన్‌కు చేరుకున్నారు. అయినా ఆశల్లేని మ్యాచ్‌లో టీమిండియా గొప్ప పోరాటం చేసింది. జడేజా (77; 59 బంతుల్లో 4/4, 4/6), ధోనీ (50; 72 బంతుల్లో 1/4, 1/6) వీరోచిత ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను దాదాపు గెలిపించే ప్రయత్నం చేశారు. కానీ కీలక సమయంలో ఔట్ కావడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. దీంతో 18 పరుగుల తేడాతో గెలిచిన న్యూజిలాండ్ ఫైనల్‌కు చేరుకుంది. భారత్ 49.3 ఓవర్లలో 221 పరుగులకే పరిమితమైంది. న్యూజిలాండ్ బౌలర్లలో హెన్రీ మూడు, బౌల్ట్, శాంట్నర్ చెరో రెండు వికెట్లు తీశారు. ఈ ఓటమితో భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

ప్రపంచకప్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి సెమీస్‌లో భారత్ 18 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. అడుగంటిన ఆశలను తిరిగి రేకెత్తించిన జడేజా అవుటయ్యాక మ్యాచ్ స్వరూపం మారిపోయింది. ధోనీ అవుటయ్యాక ఫలితం తేలిపోయింది. మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ మాట్లాడుతూ.. కివీస్ తమకంటే ధైర్యసాహసాలు ప్రదర్శించి విజయం సాధించిందని కొనియాడాడు. బంతితో తొలుత అద్భుతంగా రాణించినప్పటికీ బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయ్యామని, తమ ఓటమికి అదే కారణమని పేర్కొన్నాడు.

న్యూజిలాండ్‌ను ఛేదించగలిగే స్కోరుకే అవుట్ చేసినా లక్ష్య ఛేదనలో చతికిల పడ్డామన్నాడు. జడేజా అదరగొట్టే ప్రదర్శన చేశాడని ఆకాశానికెత్తేశాడు. ధోనీ మంచి భాగస్వామ్యం అందించాడని అన్నాడు. అయితే, విజయానికి చేరువగా వచ్చి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని పేర్కొన్నాడు. విజయానికి న్యూజిలాండ్‌కు అన్ని విధాల అర్హత ఉందన్నాడు. ఆ జట్టు తమకంటే బాగా ఆడిందని, తమకంటే ధైర్యం ప్రదర్శించిందని ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా తమకు మద్దతుగా నిలిచిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు.

**సెమీఫైనల్ ఫలితంపై ప్రధాని మోదీ ఏమన్నారంటే!**

భారత్-న్యూజీలాండ్ మధ్య మాంచెస్టర్‌లో జరిగిన క్రికెట్ ప్రపంచ కప్ సెమీఫైనల్ ఫలితంపై ప్రధాని మోదీ స్పందించారు. ఫలితం నిరాశ పరిచినా చివరిదాకా గొప్ప పోరాట పటిమ కనబరిచారంటూ ట్వీట్ చేశారు. ఫీల్డింగ్ గర్వపడేలా ఉందని ప్రశంసించారు. జీవితంలో గెలుపోటములు సహజమేనన్నారు. భవిష్యత్తులో టీమ్ ఇండియా రాణించాలని మోదీ ఆకాంక్షించారు.

# విశాఖ పోర్టు కార్గో హ్యాండ్లింగ్ కార్మికులను ఆదుకోండి

- కేంద్ర షిప్పింగ్‌మంత్రి మాండవీయకు వినతిపత్రం సమర్పణ
- యం.పి. ఎం.వి.వి. వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి



ఢిల్లీ : విశాఖపట్నం పోర్టు ట్రస్టు కార్గో హ్యాండ్లింగ్ డివిజన్‌లో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న క్యాజువల్ కార్మికులను (347 బ్యాచ్) ఆదుకోవాలని కేంద్ర షిప్పింగ్ శాఖామంత్రి మాండవీయను పలువురు కార్మికులు కోరారు. బుధవారం విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు కార్మికులు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. 2009లోనే తామంతా పోర్టులో విలీనం అయినప్పటికీ అప్పటి నుంచి తాము పనిచేస్తున్న విభాగంలో సరిగ్గా పని వుండటం లేదని, దీనితో తామంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అయితే మిగిలిన విభాగాల్లో పూర్తిస్థాయిలో పని లభ్యత వుందని, కాబట్టి తమను ఆయా విభాగాల్లోకి రీడిప్లయిమెంటు ద్వారా నియమించాలని తద్వారా తమకు ఉద్యోగభద్రత కల్పించాలని వీరు కేంద్రమంత్రిని కోరారు. తామంతా కారుణ్య నియామకాల్లో భాగంగా మార్చి 2009లో విధుల్లో చేరడం జరిగిందన్నారు. అయితే అప్పటి నుంచి వివిధ కారణాలతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. డి.ఎల్.బి. నుంచి పోర్టులో అగ్రిమెంటు ప్రకారం తమను క్యాజువల్ వర్కర్స్‌గా అపాయింటెమెంట్ చేశారని, మొత్తం 347 మందిలో ఇప్పటికే 20 మందిని రెగ్యులర్ మజ్దూర్‌లుగా పర్మినెంట్ చేయడం కూడా జరిగిందని మంత్రికి తెలియజేశారు. తమకు పని వుంటేనే వేతనం అని, లేకుండా లేదని కాబట్టి ఆర్థికపరంగా తమ కుటుంబాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామన్నారు. గత ఐదు నెలలుగా సరిగ్గా పనిలేక, జీతాలు రాక కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాబట్టి తమను పనివున్న విభాగాల్లో బదిలీ చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అయితే .యం.పి. ఎం.వి.వి, కార్మికుల వినతిపై కేంద్రమంత్రి మాండవీయ సానుకూలంగా స్పందించారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషిచేయడం జరుగుతుందని హామి ఇచ్చారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో కార్మికులతో పాటు విశాఖ పోర్టుట్రస్టీ మాజీ సలహాదారు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రికి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా విశాఖ యం.పి. ఎం.వి.వి.ని కేంద్రమంత్రి మాండవీయ తొలుత సాదరంగా ఆహ్వానించారు.

# తితిదే జేఈవోగా ధర్మారెడ్డి నియామకం



అమరావతి: తితిదే (తిరుమల) జేఈవోగా ఏవీ ధర్మారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర హోంశాఖలో సంయుక్త కార్యదర్శి హోదాలో ఉన్న ధర్మారెడ్డిని డిప్యుటేషన్‌పై ఏపీకి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. సీఎం జగన్ దీనిపై ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో మాట్లాడటంతో పాటు లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను సమ్మతిస్తూ కేంద్ర హోంశాఖ ఇచ్చిన అనుమతికి కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ సోమవారం ఆమోదముద్ర వేసింది. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ధర్మారెడ్డిని తిరుమల జేఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ధర్మారెడ్డి గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 2004 జులై 5 నుంచి 2006 సెప్టెంబరు 9 వరకు తిరుమల జేఈవో హోదాలో ప్రత్యేకాధికారిగా పనిచేశారు.

రెండో విడతగా 2008 ఏప్రిల్ 2 నుంచి 2010 ఆగస్టు 31 వరకూ విధులు నిర్వర్తించారు.

## కళ్యాణ వేంకటశ్వరస్వామి పార్వేట ఉత్సవం

తిరుమలః సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి నడిచిన మార్గంగా భక్తులు విశ్వసించే శ్రీవారి మెట్టు సమీపంలో శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాలు వైభవంగా ముగిశాయి. అనంతరం మంగళవారం పార్వేట ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఉదయం 9.00 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపుగా శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకున్నాయి. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడుసార్లు బళ్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకొచ్చారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి మండపంలో స్వామివారికి నివేదన నిర్వహించారు. అనంతరం శ్రీవారు వెంటరాగా... ఆలయ అర్చకులు బాలాజీ రంగ కుమార్ స్వామి శ్రీవారి అనుమతితో ముమ్మారు వన్యమృగాలను వేటాడారు.

# చంద్రబాబు భద్రత వివరాల్ని బహిరంగపర్చలేం

**ఇన్ కెమెరా ప్రొసీడింగ్స్ జరపాలని కోరిన ఏజీ**



అమరావతి : తెదేపా అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భద్రత పునరుద్ధరణపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతకు ప్రస్తుతం కల్పిస్తున్న భద్రతకు సంబంధించిన వివరాలతో కౌంటర్ అఫిడవిట్‌ను అడ్వకేట్ జనరల్ (ఏజీ) దాఖలు చేశారు. వాదనలు బహిరంగంగా కాకుండా ఇన్ కెమెరా ప్రొసీడింగ్స్ జరపాలని ఆయన కోరారు. ప్రతిపక్ష నేతకు సంబంధించిన భద్రతా వివరాలు బహిరంగం చేయలేమని ఈ సందర్భంగా ఏజీ కోర్టుకు తెలిపారు. చంద్రబాబు భద్రతపై ఉన్నతాధికారి ఇన్ కెమెరా ప్రొసీడింగ్స్‌లో వివరణ ఇస్తారని పేర్కొన్నారు.

దీంతో ఇన్ కెమెరా ప్రొసీడింగ్స్‌కు అనుమతిస్తూ హైకోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# గిరి ప్రదక్షిణకు ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



విశాఖపట్నంః శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి గిరి ప్రదక్షిణ ఉత్సవం సందర్భంగా 15వ తేదీ మరియు ఆషాఢ పౌర్ణమి సందర్భంగా 16 తారీఖులలో ప్రదక్షిణ చేయు భక్తుల సౌకర్యార్థం 15 తెల్లవారి విశాఖ నగరం నలుమూలల నుండి అదనంగా 150 ప్రత్యేక బస్సులు నడుపుటకు నిర్ణయించడం అయినదనీ రీజనల్ మేనేజర్ ఎం.వై. దానం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక బస్సుల ఏర్పాటు నిమిత్తం ఇడి., విజయనగరం, రీజనల్ మేనేజర్, విశాఖపట్నం మరియు ఇతర అధికారులు మరియు డిపో మేనేజర్లతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రత్యేక బస్సులను 15 తెల్లవారు జాము నుండి 16వ తేదీ వరకు నిరంతరాయంగా నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. కావున భక్తులందరూ ఈ సదవకాశాన్ని వినియోగిఞచుకోవాలని రీజనల్ మేనేజర్ దానం కోరారు.

## ఏసీబీ వలలో వీఆర్వో

కొండదుర్గు: లంచం తీసుకుంటూ ఓ అవినీతి వీఆర్వో ఏసీబీ వలకు చిక్కాడు.

డిజిటల్ పాసుపుస్తకం కోసం ఆశ్రయించిన రైతునుంచి రూ.4 లక్షలు తీసుకుంటూ అడ్డంగా బుక్కయ్యాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కొందుర్గులో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనను ఏసీబీ డీఎస్పీ సూర్యనారాయణ ఛేదించారు.

# జగన్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**అచ్చెన్నాయుడు**



అమరావతి: అసెంబ్లీలో ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారని.. దీన్ని స్వాగతిస్తున్నట్లు టీడీఎల్పీ ఉప నేత అచ్చెన్నాయుడు తెలిపారు. బీఏసీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సభ్యుల సంఖ్యను బట్టి కాకుండా విపక్షాలకు ఎక్కువ సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం అనేక అంశాలు చర్చించాలని నిర్ణయం తీసుకుం దన్నారు. దానికి ఎక్కడా అడ్డురాకుండా ఉంటామని తెలిపారు. కరవుపై కూడా చర్చించాలని కోరామన్నారు. దీనికి ప్రభుత్వం కూడా అంగీకారం తెలిపిందని వివరించారు. గురువారం ప్రశ్నోత్తరాల తర్వాత దీనిపై చర్చిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో పొలిటికల్ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కూడా చర్చకు డిమాండ్ చేశామన్నారు. ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేయడం మంచిదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం విడుదల చేసే శ్వేతపత్రాల్లో వాస్తవాలుంటే స్వాగతిస్తామని పేర్కొన్నారు. అలా కాకుండా టీడీపీపై బురద జల్లేందుకే శ్వేతపత్రాలు విడుదల చేస్తే మాత్రం పోటీగా మేం కూడా విడుదల చేస్తామని ప్రకటించారు.

## ప్రమాదకర స్థాయిని దాటిన గంగా, బ్రహ్మపుత్ర!

డెహ్రాడూన్: భారీగా కురుస్తున్న వర్షాలతో గంగానదికి వరద పోటెత్తుతోంది. రిషికేశ్ వద్ద గంగామాత ఉగ్రరూపం దాల్చింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రిషికేశ్ వద్ద గంగానది నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. నదీ తీరంలో నివసించే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉత్తరాఖండ్‌లోని అన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ మంగళవారమే హెచ్చరించింది. పలుచోట్ల కొండ చరియలు కూడా విరిగి పడుతున్నాయి. ఈ నేపథ్యంలో పర్యాటకులు సైతం అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయలోనూ భారీ వర్షాలు నమోదవుతున్నాయి.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com